
పరమపిత శివపరమాత్మ
భగవంతుని సత్య స్వరూపం

# శివబాబా

# అనుచరుడు



## ఒక అసామాన్య, అలౌకిక మానవుని అద్భుత ఆధ్యాత్మిక అనుభవాలు

**పరిచయం** - అతని లౌకిక పేరు 'దాదా లేఖరాజ్' ; జననము 1876 సం॥రం సింధు హైదరాబాదు (పాకిస్థాన్) ప్రాంతములో కృపలానీ కులములో ఒక వైష్టవ భక్తాగ్రేసరుని ఇంట జరిగినది. ఆయన తండ్రి ఒక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడుగా ఉండేవారు. వీరిది హిందూ వైష్ణవ కుల సంప్రదాయం. దాదా వజ్రాల వ్యాపారి.

**వ్యక్తిత్వం** - దాదా కోట్లకు పడగలెత్తిన కోటీశ్వరుడు అయినప్పటికీ చాలా నమ్రతగా, వినయంగా ఉండేవారు. ఆయన వ్యక్తిత్వం చాలా గొప్పది, బాహ్య సౌందర్యమే కాకుండా ఆంతరంగిక సౌందర్యం కూడా అతని సొంతం. వస్తు వైభవాలపై లేశమాత్రం కూడా ఆసక్తి ఉండకుండా సదా సంతుష్టిగా ఉండేవారు, ఎందుకంటే బాల్యంలో సామాన్య పేద జీవితం యొక్క అనుభవం కూడా ఉంది అందువలన పరమాత్మ పేదలపాలిట పెన్నిధి అని ఆయన అంటూండేవారు. ఆయన విశేషంగా ఒక శిక్షణను ఇచ్చేవారు – పిల్లలూ! ఎప్పుడూ ఎవరినీ దానం కానీ, చందాలు కానీ అడగకండి ఎందుకంటే మీరు దాత యొక్క పిల్లలు, రాజులకు రాజుగా అయ్యే మీరు ఎవరినైనా దేని గురించి అయినా యాచించుట మీకు శోభించదు అనేవారు. అంతేకాదు ఇతర ఏ ఆత్మ యొక్క కళ్యాణార్థం ఎంత ఖర్చు పెట్టడానికి అయినా వెనుకాడేవారు కాదు. దాదాలో మరో విశేషత ఏమిటంటే సదా సర్వుల పట్ల కళ్యాణభావన కలిగి ఉండటం. అతని మనస్సులో ఎవరి పట్ల శత్రుత్వ భావన ఉండేది కాదు. బుద్ధి కుశలత కూడా దాదాకు చాలా ఎక్కువ. తన దగ్గరకి తీసుకువచ్చిన వజ్రాన్ని చూడగానే దాని మూల్యాన్ని చెప్పేసేవారు. అతని స్నేహితులు, వ్యాపార సంబంధీకులు అందరితో చాలా నిజాయితిగా, గౌరవప్రదంగా ఉండేవారు.

**భక్తిభావం** - దాదా బాల్యం నుండీ శ్రీమన్నారాయణుని అనన్య భక్తుడు. నారాయణుని చిత్రాలు కేవలం పూజగదిలోనే కాక శయనమందిరంనందు మరియు తన జేబులో కూడా ఉంచుకునేవారు. ఒకసారి లక్ష్మీ నారాయణుల చిత్రపటం ఒకదాని యందు లక్ష్మీదేవి నారాయణుని పాదాలు వత్తుతున్నట్లుగా ఉండటం చూసి స్త్రీని దాసి రూపంలో చూపించటం ఆయనకు నచ్చక చిత్రకారులను పిలిపించి లక్ష్మీనారాయణులను సమానంగా చూపెడి విధముగా చిత్రాన్ని గీయించుకున్నారు.

దాదా భక్తిలో పరిపక్వత ఎలాంటిదంటే – వ్యాపారంలో కానీ, ఇంటిలో కానీ ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఒక్కరోజైనా పూజా పునస్కారాలు, నిత్యనియములను వదిలేవారు కాదు. రైలు ప్రయాణం చేయుచున్నప్పటికీ భగవద్గీత పారాయణము తప్పకుండా చేసేవారు. ఎందుకంటే దాదాకు గీత అంటే ఎనలేని ఆసక్తి. వజ్రాల వ్యాపారం నిమిత్తం అనేకమంది ప్రముఖ వ్యక్తులు, రాజులు అతిధులుగా వచ్చినప్పుడు కూడా తన నిత్య పూజా నియమాలను వదిలేవారు కాదు. వారికి ఇచ్చే విందులో కూడా సాత్విక ఆహారమే ఉండేది, అప్పుడు ఆ రాజులు దాదాతో – నీ విందు చప్పగా ఉంది అని అనేవారు. మీ గురించి నా నియమాలను ఎలా ఉల్లంఘించగలను అని దాదా సమాధానం చెప్పేవారు అది విని వారు నవ్వుకునేవారు.

దాదాకు అమర్‌నాథ్, హరిద్వార్, ప్రయాగ, బృందావనము, కాశీ వంటి తీర్ధస్థానాలపై చాలా మక్కువ ఉండేది. సాధు సన్యాసులకు ఆతిద్యం ఇచ్చుటలో అతనికి ఎక్కువ ఆనందం కలిగేది. గురువుల ఎడల ఎనలేని వినయము, భక్తి, గౌరవాలు ఉండేవి. దాదా ఎటువంటి కార్యము చేసినను అందులో అతడి భక్తితత్వము ప్రదర్శితమయ్యేది. తన పుత్రికల వివాహ సందర్భంలో కూడా వారికి కట్న కానుకలతో పాటు భగవద్గీతను, వెండితో చేసిన దేవుని మందిరాన్ని కానుకగా ఇచ్చేవారు. వివాహ మహోత్సవాల సందర్భంలో కూడా గురువు సమక్షములో సత్సంగమును ఏర్పరచి అక్కడి వాతావరణమునంతటినీ ఆధ్యాత్మికముగా తయారుచేసేవారు.

**ఆధ్యాత్మిక ప్రేరణలు** – ఈవిధంగా దాదా వయస్సు 60 సం॥లు అవుతున్న సందర్భంలో ఇప్పుడు ఇక మనము వానప్రస్థీయులం ఏదొక ఏకాంత ప్రదేశమునకు వెళ్ళి శేష జీవితాన్ని దైవనామస్మరణలో గడుపుదాం అని ఆయన పత్ని యశోద తన అభిప్రాయాన్ని తెలుపగా దానికి దాదా – అగు, ఇప్పుడే కాదు, మరికొంత ధనం సంపాదించిన తర్వాత ఆ పని చేద్దాం, ఎందుకంటే ఎంత ఎక్కువ సంపాదిస్తే అంత ఎక్కువ దానాలు చేయవచ్చు అని అనెను. కానీ మనిషి ఒక తలిస్తే దైవం మరొకటి తలచినట్లుగా ఎటువంటి ప్రయత్నం లేకుండానే ఆయన మనస్సులో అలౌకిక ఈశ్వరీయ ప్రేరణలు కలగడం ప్రారంభించినవి.

**తొలి సాక్షాత్కారం** – ఒకసారి దాదా బొంబాయిలోని బబుల్‌నాధ్ (శివుడు) ఆలయానికి ఎదురుగా ఉన్న తన ఇంటి ప్రాంగణంలో కూర్చుని ఉన్నారు. అదే సమయంలో ఆయన మనస్సులో ఒక అనుభవం అవ్వటం ఆరంభమైంది. ఆ స్థితిలో దాదాకు ముందుగా చతుర్భుజ విష్ణువు యొక్క సాక్షాత్కారం జరిగింది. ఈ దివ్య సాక్షాత్కారము తన గురువులలో ఎవరో ఒకరు చేయించి ఉంటారనుకుని తన గురువులందరి దగ్గరకు వెళ్ళి తనకు జరిగిన సాక్షాత్కారం గురించి వివరించారు. కానీ ఆ గురువులందరు ఈ సాక్షాత్కారం గురించి మాకు ఏమీ తెలియదు అని చెప్పెను. ఈ సంఘటన జరిగిన కొంతకాలమునకు దాదా వారణాసి వెళ్ళిపోయారు.

తర్వాత మరోరోజు నిరాకార జ్యోతిర్లింగం శివపరమాత్ముని దివ్య సాక్షాత్కారం అయ్యింది. ఆ తర్వాత ఆ సాక్షాత్కారంలోనే కలియుగ సృష్టి యొక్క మహావినాశనం స్పష్టంగా కనిపించింది. ఆ దృశ్యంలో బాంబులు పేలడం, వాటి నుండి అగ్ని జ్వాలలు ఎగసిపడటం కనిపించాయి. ఏ రోజుల్లోనైతే దాదాకు సాక్షాత్కారం జరిగిందో ఆరోజుల్లో హిరోషిమా, నాగసాకి నగరములపై బాంబులు విసరలేదు. ఆ కాలంలో అణుబాంబులే లేవు. ప్రయోగశాలల్లో శాస్త్రజ్ఞులు ప్రయోగాలు జరుపుతున్న రోజులవి. అలాంటి కాలంలోనే దాదాకు శివపరమాత్మ దివ్యదృష్టిని ప్రసాదించి జరగబోయే వినాశనాన్ని

చూపించారు. ఆ వినాశన దృశ్యాలలో - ఉప్పెన వచ్చినట్లు ప్రజలందరు అత్యంత భయంతో రక్షణ కొరకు అటునిటు పరిగెడుతున్నారు అయినా కానీ రక్షించబడక చనిపోతున్నారు. అలాగే మరోప్రక్క అగ్నిజ్వాలల్లో అనేక జీవులు, ప్రాణులు భస్మం అయిపోతున్నట్లు, ఇంకోప్రక్క రోకలి అంత లావు ధారతో వర్షం కుంభవృష్టిగా కురుస్తూ ఆ నీటి ప్రవాహంలో మరియు భూకంపాల ద్వారా అనేకులు ప్రాణాలు వదిలేస్తున్నట్లు కనిపించింది. మొత్తం పంచతత్వాల యొక్క అంతిమ విరాఠ రూపం అంతా ఆ సాక్షాత్కారంలో కనిపించింది. ఈవిధమైన అతి భయంకర దృశ్యాలు చూసిన దాదా కన్నులు అశ్రుధారలతో నిండి భీతి చెంది హృదయం ద్రవించిపోయింది. ఓ భగవంతుడా! ఇక చాలు, ఇంత భయంకర వినాశనమును చూసిన నా మనస్సు చాలా భీతిల్లింది, ఇక నీ యొక్క మోహన రూపం చూపించు అని వేడుకొనెను. అప్పుడు మహా వినాశనంతరం ఆత్మలన్నీ ఆత్మల ఇల్లు అయిన పరంధామానికి తిరిగి వెళ్ళిపోవుచున్నట్లు మరలా తిరిగి ప్రకాశిస్తున్న నక్షత్రాల వలె ఈ సృష్టి మీదకు వచ్చి ఆ నక్షత్రాలు రాజకుమారి, రాజకుమారులుగా మారుతున్నట్లు అనగా మరలా రాబోయే సత్యయుగం యొక్క సుందర దృశ్యాలు కనిపించాయి.

**<u>వైరాగ్యం</u>** - ఇలా భవిష్యత్తులో కానున్న మహావినాశనమును సాక్షాత్కారంగా చూసిన దాదాకు తన నిజవ్యాపారమునందు ఆసక్తి పూర్తిగా తగ్గిపోయింది. ఆ రత్నములన్నీ అతనికి గులకరాళ్ళు వలె కనిపిస్తున్నాయి. ఇది అంతా నకిలీ వ్యాపారం అని అతనికి అనిపిస్తూ ఉంది అందువలన దాదా తన భాగస్వామితో - ఇక నాకు సెలవు ఇవ్వు, నేను నీతో అభిప్రాయ భేదం వచ్చి వ్యాపారాన్ని విడిచిపోవటం లేదు. ఈ వ్యాపారం అంతా నాకు నకిలీగా అనిపిస్తుంది, నా మొత్తం ధనాన్ని ఈశ్వరీయ సేవలో వినియోగించాలని నిశ్చయించుకున్నాను, నేనిప్పుడు నిన్ను లెక్కలన్నీ వివరించమని అడగడానికి రాలేదు, నీవు వకీలుని పిలిచి న్యాయసమ్మతంగా నాకు ఎంత ధనం వస్తుందో అది ఇచ్చేయి, నేను నా సర్వస్వాన్ని ఈశ్వరీయ యజ్ఞంలో సమర్పితం

చేయాలని అనుకుంటున్నాను అని చెప్పి వకీలు సంప్రదింపు ద్వారా వచ్చిన ధనాన్ని తీసుకుని సింధుకు తిరిగివచ్చారు.

**శివపరమాత్మని ప్రవేశం** – ఆ తర్వాత ఒకానొక పర్యాయము దాదాగారి గురువు అక్కడికి వచ్చారు. ఆయన వచ్చినందుకు గాను దాదా 25000 రూ॥లు ఖర్చు చేసి ఒక ఆధ్యాత్మిక సద్గోష్టి ఏర్పాటు చేశారు. ఆ సభలో అనేకమంది కూర్చుని ఉన్నారు. కానీ అంతమందిలో దాదా యొక్క కూర్చునుట మరియు లేచి నిల్చొను తీరు విభిన్నంగా మరియు నూతనంగా ఉంది. గురువుగారు ఉపన్యాసం చెప్తున్న సమయంలో దాదా హఠాత్తుగా లేచి తన గదిలోకి వెళ్ళెను. గతంలో దాదా ఎప్పుడూ అలా సభ మధ్యలో లేచి వెళ్ళిన సందర్భాలు లేవు. అప్పుడు ఆయన ధర్మపత్ని యశోద మరియు ఆయన కోడలు బ్రిజేంద్ర కూడా దాదా వెళ్ళిన గదిలోకి వెళ్ళారు. ఆ గదిలో కూర్చున్న దాదా యొక్క నేత్రాలు అత్యంత ఎరుపు వర్ణంలో రెండు ఎర్రని దీపాలు వెలుగుతున్నట్లుగా ఉండి ఆ వెలుగు ముఖమంతా వ్యాపించి ఒక అశరీర స్థితిలో ఉన్నారు. ఆ తర్వాత కొన్ని మాటలేవో నెమ్మదిగా వినిపించటం తెలుస్తుంది కానీ అవి దాదా మాటల వలె కాక వేరెవరో మాట్లాడుతున్నట్లుగా ఉంది. ఆ మాటలు ఏమనగా –

**నిజానంద స్వరూపం శివోహం శివోహం**
**జ్ఞానానంద స్వరూపం శివోహం శివోహం**
**ప్రకాశానంద స్వరూపం శివోహం శివోహం**

ఆ తర్వాత దాదా తన నేత్రములు తెరుచుకుని ఆశ్చర్యముతో గది నలుమూలలా చూడటం ప్రారంభించారు. అప్పుడు దాదాను మీకు ఏమనిపించింది, ఏమి కనిపించింది అని అడగగా ఒక శక్తి స్వరూపము, ప్రకాశ స్వరూపం, అది ఏమిటో కొత్త ప్రపంచము. ఈ ప్రపంచానికి చాలా దూరంగా పైన తారలలో ఎవరో ఉన్నారు ఆ తారలు క్రిందకి దిగి రాకుమారీ కుమారులుగా మారుతున్నారు అప్పుడు ఆ ప్రకాశము మరియు శక్తి

స్వరూపం చెప్పింది – ఇటువంటి ప్రపంచాన్ని నీవు తయారుచేయాలి అని. కానీ ఎలా తయారు చేయాలో మాత్రం చెప్పలేదు అని వివరించెను. ఇక అప్పటి నుండీ అలా చెప్పింది ఎవరు? అలాంటి ప్రపంచాన్ని నేను ఎలా తయారు చేయాలి? ఎటువంటి శక్తి నన్ను జ్ఞానయుక్తం గావించి నాకు దివ్య సాక్షాత్కారాలను చేయిస్తుంది? ఆ శక్తి యొక్క రహస్యం ఏమిటి అని ఎంతగానో ఆలోచించటం మొదలు పెట్టారు. అలాంటి స్థితిలో దాదాను చూసిన వారి కుటుంబ సభ్యులు దాదాకు ఏమైనా అయ్యిందా? అని అనుకున్నారు. ఎవరితోనూ మాట్లాడకుండా ఆత్మచింతనలో లీనమైనట్లుగా ఉండేవారు. ఆ తర్వాత ఒకరోజు స్వయం దాదాకే స్పష్టంగా తెలిసింది – పరమాత్మ శివుడు తన శరీరంలో ప్రవేశించి తన పరిచయాన్ని తాను చెప్పి ఈ సాక్షాత్కారాలన్నీ చేయిస్తున్నారని. ఇలా స్వయం భగవంతుడే అంతర్గతంగా భోదించుచున్న గీతాజ్ఞానమును పొందుచున్న కొలదీ అతడు భగవద్గీతను చదువుటను మానివేసెను. తానే స్వయంగా అర్జునునిగా పరమాత్మ శివుడు తన జ్ఞాన పిపాసను తృప్తి పరచినట్లుగా దాదాకు అనుభూతి కల్గింది. అంతేకాదు; ఇంత వరకు దాదాగా పిలవబడిన అతని శరీరంలో పరమాత్మ శివుడు ప్రవేశించిన పిమ్మట అతనికి "ప్రజాపిత బ్రహ్మ" అను కర్తవ్య నామమును పరమాత్మయే ఇచ్చినారు. ఆయనే నేటి మన బ్రహ్మాబాబా. ఆయన శరీరంలో ప్రవేశించి శివపరమాత్మ తెలియజేసిన జ్ఞాన రాజయోగాలను అభ్యసించేటందుకు అనేకులు ఆయన ఇంటికి వచ్చేవారు ఆనాటి ఆ సత్సంగానికి ఓంమండలి అనే పేరు ఉండేది; అదే నేడు – ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అనే పేరుతో కొనసాగుచున్నది. ఇవన్నీ ఆయన అలౌకిక జీవనం యొక్క ప్రారంభంలోని విషయాలు; కానీ అలౌకిక జీవితపు పురుషార్థంలోని విశేష ధారణలు గురించి స్వయంగా శివబాబా అవ్యక్తమురళీల్లో తెలియజేసిన పాయింట్స్ తదుపరి పేజీల్లో –

శివపరమాత్మ మహావాక్యం :- (21-1-69) శివబాబా బ్రహ్మ ద్వారా పిల్లలను రచించారు. పిల్లలు పెద్దయిన తర్వాత తండ్రి  రిటైర్ అవుతారు కదా! అదేవిధంగా ఇప్పుడు బాబా వానప్రస్థస్థితిలో ఉన్నారు. మీకు కార్యం ఇచ్చి చూస్తూ ఉన్నారు. శరీరం వదలేసినా చేయి, తోడు వదలలేదు.

శివపరమాత్మ మహావాక్యం :- (21-1-69)  బ్రహ్మాబాబాపై స్నేహం ఉంటే స్నేహానికి గుర్తు ఏమిటి?  కన్నీళ్ళు రావటం ఇది స్నేహం కాదు. ఏ వస్తువు పై ఆయనకి స్నేహం ఉందో దానిపై మనకి కూడా స్నేహం ఉండాలి. బ్రహ్మాబాబాకి సేవపై స్నేహం ఉండేది అందువలనే అంతిమంలో కూడా సేవ యొక్క ప్రత్యక్షత చూపించారు. సేవపై, బాబా ఆజ్ఞలపై ప్రేమ ఉంటేనే బాబాపై స్నేహం ఉన్నట్లు.

శివపరమాత్మ మహావాక్యం :- (6-2-69) బ్రహ్మాబాబాకి పిల్లలపై చాలా స్నేహం ఉండేది. తన శరీరశక్తిని కూడా చూసుకోకుండా ఎక్కువ సమయం పిల్లలకు సెర్చ్‌లైట్(శక్తి) ఇస్తూ ఉండేవారు. బాబాపై స్నేహం ఉంది అంటే బాబా ఏ కర్మ చేసి చూపించారో ఆ కర్మ చేయాలి.

శివపరమాత్మ మహావాక్యం :- (20-12-69) బ్రహ్మాబాబా వేలమంది మధ్యలో ఉన్నా కానీ ఒక అలౌకిక వ్యక్తిలా కనిపించేవారు, సాకారంలో బాబాని ఈయన ఎవరో అలౌకిక వ్యక్తి అని వర్ణన చేసేవారు. వేలమందిలో ఒక వజ్రంలా మెరుస్తూ కనిపించేవారు. ఆదిలో అలౌకిక స్థితి యొక్క బలం ఉండేది. వాక్కు యొక్క బలం ఉండేది కాదు. ఇప్పుడు వాక్కు యొక్క బలం ఉంది కానీ అలౌకికస్థితి యొక్క బలం గుప్తమైపోయింది. ఇప్పుడు అలౌకికతను చూపించాలి. సేవ చేసే సమయంలో ఇతరుల వైబ్రేషన్స్‌లోకి మనం వెళ్ళకూడదు. మన వైబ్రేషన్స్ ద్వారా వారిని పరివర్తన చేయాలి. ఈ విషయంలో బ్రహ్మాబాబాను అనుసరించండి.

శివపరమాత్మ మహావాక్యం :- (18-1-70) సాకారంలో బ్రహ్మాబాబా - ఆత్మకి శక్తి ఎలావస్తుంది? అనేది కర్మ చేసి చూపించారు. మొట్టమొదట సమర్పణ యొక్క అడుగువేసారు. లోపల, బయట ఉన్న చెడుని అర్పణ చేసారు. ఏమీ ఆలోచించలేదు. ఆలోచించి ఆలోచించి అర్పణ చేస్తే దానికి ఫలం లభించదు. ఈ విధంగా సంపూర్ణ సమర్పణ కానంతవరకు ఆత్మలో శక్తి నిండదు.

శివపరమాత్మ మహావాక్యం :- (25-1-70) ఆదిలో సమయం యొక్క గంటలు మ్రోగాయి ఎప్పుడైతే మమ్మా (జగందా సరస్వతి) శరీరం వదిలి పెట్టారో అప్పుడు మొదటి గంట మ్రోగింది బ్రహ్మాబాబా శరీరం వదిలి పెట్టినప్పుడు రెండవగంట మ్రోగింది. ఇప్పుడు మూడవగంట మ్రోగనున్నది. ఈ మూడవ గంట మ్రోగే సమయం లోపు ఎవరైతే తయారవ్వరో వారు ఆవిధంగానే ఉండిపోతారు. ఈ మూడవ గంటలో వ్యర్థసంకల్పాల రూపి బెడ్డింగ్, సమస్యలరూపి పెట్టెను మూసేయాలి అప్పుడే ఇంటికి వెళ్ళగలరు.

శివపరమాత్మ మహావాక్యం :- (26-3-70) సాకారంలో బ్రహ్మాబాబా సంపూర్ణతకి సమీపంగా చేరుకున్నప్పుడు ఒక విశేషగుణం ఆయనలో కనిపించేది. ఉపరామ్‌స్థితి (అతీతస్థితి) కనిపించేది. ఈ దేహంతో కూడా అతీతం అయ్యారు. సంస్కారాలకి కూడా అతీతం అయ్యారు. ఈ గుణం ద్వారా అందరు బ్రహ్మాబాబాలో అవ్యక్త అనుభవం చేసుకునేవారు.

శివపరమాత్మ మహావాక్యం :-(26-3-70) బ్రహ్మాబాబా మాట్లాడేటప్పుడు ప్రతీ విషయంలో బాబా, బాబా అనేవారు ఎందుకంటే ప్రతీ విషయంలో బాబా, బాబా అని చెబితే ఎవరికైనా బాణం తగులుతుంది. ఎప్పుడైతే బాబా, బాబా అని స్మృతి వస్తుందో అప్పుడు నేను-నాది అనేది సమాప్తి అయిపోతుంది. ఎక్కడ నేను అనే మాట వస్తుందో అక్కడ బాప్‌దాదా స్మృతి రావాలి. ఎక్కడైతే నా తెలివి అనే భావన వస్తుందో అక్కడ బాబా యొక్క శ్రీమతం జ్ఞాపకం రావాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(2-4-70) ఆదిలో బ్రహ్మాబాబాకి సేవ యొక్క బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉండేది. ఇప్పుడు పిల్లలకు కేవలం సర్వీస్ యొక్క బాధ్యతే ఉంది. బ్రహ్మాబాబాకి అన్ని బాధ్యతలు ఉండేవి అయినా కానీ అతీతస్థితిలో ఉండేవారు అదేవిధంగా మీరు కూడా ఎంత బాధ్యతలో ఉన్నా కానీ ఇప్పుడిప్పుడే మాటలలోకి రావాలి మరలా మాస్టర్ సర్వశక్తివంతులయ్యి మాటలకి అతీతం అవ్వాలి. ఎంత పనిలో ఉన్నా కానీ ఒక్క సెకను అయినా తీసి ఈ అభ్యాసం చేయాలి.

శివపరమాత్మ మహావాక్యం :- (1-11-70) బ్రహ్మాబాబా, శివబాబా సమానంగా తయారయ్యారు బాబాలో ఆ సమానత ఏవిధంగా వచ్చింది? సంపూర్ణత ద్వారా ఒక్క సెకనులో సమానత వచ్చింది. ఇలా సమర్పణ చేసే శక్తి ఉండాలి. ఇలా బాబాకి సమర్పణ చేసినప్పుడు ఇక మన యొక్క లేక ఇతరుల యొక్క అధికారం ఉండదు. ఎవరికైనా ఏదైనా వస్తువు అర్పణ చేస్తే దానిపై ఇక మన అధికారం ఉండదు. ఒకవేళ మన యొక్క లేక ఇతరుల యొక్క అధికారం ఉంది అంటే సర్వ సమర్పణలో లోపం

వస్తుంది. ఇలా సమర్పణ అయితే బాబా సమానంగా కాలేరు. ఆలోచించి, ఆలోచించి సమర్పణ అయితే ఆ ఆలోచనలే వ్యర్ధసంకల్పాల రూపంలో విఘ్నంగా అవుతాయి.

శివపరమాత్మ మహావాక్యం :- (22-1-71) బ్రహ్మాబాబాకు సర్వాత్మలకి నిమిత్తంగా అయిన కారణంగా ఎక్కువ బలంఉండేది. అదేవిధంగా నిమిత్తంగా అవ్వటం ద్వారా ఎక్కువ బలం లభిస్తుంది ఇలా ఎక్కువ బలం లభించటం ద్వారా విశేష సేవ జరుగుతుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(6-5-71) బ్రహ్మాబాబా యొక్క ప్రతి కర్మ స్మృతిచిహ్నంగా తయారయ్యింది.అదేవిధంగా మీ యొక్క కర్మని స్మృతిచిహ్నంగా చేసుకోవాలంటే 2 విషయాలను స్మృతి ఉంచుకోండి. ఆధారమూర్తి మరియు ఉద్ధారమూర్తి. మిమ్మల్ని మీరు విశ్వానికి ఆధారమూర్తులుగా భావిస్తే ప్రతి కర్మ ఉన్నతంగా అవుతుంది. వెనువెంట సర్వాత్మల పట్ల కళ్యాణం యొక్క భావన వృత్తిలో, దృష్టిలో ఉండటం ద్వారా ప్రతి కర్మ శ్రేష్టంగా అవుతుంది. ఈ శ్రేష్టకర్మకే స్మృతి చిహ్నం తయారవుతుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(19-7-71) బ్రహ్మాబాబా ఈ సాకారసృష్టిలో ఉంటూ అందరి ముందు ఉదాహరణగా అయ్యారు. అతి సాధారణంగా ఉండేవారు కానీ అతి మహాన్‌గా ప్రసిద్ధి అయ్యారు. ఎందుకంటే సాధారణతయే మహానతను ప్రసిద్ధి చేస్తుంది కేవలం వస్త్రధారణలోనే కాదు, మనస్సులో కూడా సాధారణంగా ఉండాలి. అప్పుడే ఉదాహరణగా కాగలము.

శివపరమాత్మ మహావాక్యం :-(21-1-72) ఆదిలో బ్రహ్మ యొక్క సంపూర్ణ స్వరూపం మరియు శ్రీకృష్ణుని యొక్క స్వరూపం రెండు వెనువెంట సాక్షాత్కారం చేసుకునేవారు. అదేవిధంగా మీరు కూడా నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తాగా అవ్వాలి. ఎలా అయితే ఆదిలో ఇంటిలో కూర్చుని ఉండగానే సమీపంగా వచ్చే ఆత్మలకి సాక్షాత్కారమయ్యేదో అలాగే ఇప్పుడు కూడా ఇక్కడ కూర్చుని ఉన్నా కానీ అనేక ఆత్మలకి సత్యయుగీ కుటుంబంలో సమీపంగా వచ్చేవారికి మీ యొక్క ఫరిస్తారూపం మరియు భవిష్యరాజ్యపదవి రెండు కలసి సాక్షాత్కారమవుతాయి. ఒక చోట కూర్చుని ఉండగానే విశ్వంలో మీ సూక్ష్మ స్వరూపం సేవ చేస్తుంది. ఇప్పుడు ఈ సేవ మిగిలి ఉంది.బ్రహ్మాబాబాలో ఈ సేవ యొక్క ఉదాహరణ చూసారు కదా. అదేవిధంగా స్వయం ఆకారీ ఫరిస్తారూపంగా అయితే మీ యొక్క సూక్ష్మస్వరూపం సేవ చేస్తుంది. ఆదిలో ఏవిధంగా అయితే సాక్షాత్కారాల ద్వారా సేవ జరిగిందో అదేవిధంగా అంతిమంలో కూడా ఈ సేవ జరగనున్నది.

శివపరమాత్మ మహావాక్యం :-(3-2-72) బ్రహ్మాబాబా స్వయం స్మృతిలో ఉండి ఏదైతే కర్మ చేసారో అవే బ్రాహ్మణ పరివారం యొక్క నియమాలు అయ్యాయి. స్వయం స్మృతిలో ఉండి ఏ మాట మాట్లాడినా, ఏ సంకల్పం చేసినా అది నియమంగా అవుతుంది. ఎప్పుడు కర్మ జరగకుండా నియమం తయారవ్వదు బ్రహ్మాబాబా స్వయం నషాలో ఉన్న కారణంగా ఒకవేళ నా ద్వారా ఏదైనా వ్యతిరేక కర్మ జరిగినా అది బాబా మంచిగా చేస్తారు అని అధికారంతో చెప్పేవారు. స్వయం స్వరూపం యొక్క స్మృతిలో ఉండటం ద్వారా ఏ కర్మ వ్యతిరేకంగా జరగదు అనే నషా ఉండేది ఎలా అయితే సాకారరూపంలో చేసి చూపించారో అదేవిధంగా ఆ విషయాలు ప్రత్యక్షరూపంలో మీరు కూడా అనుసరించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-70) ఆదిలో బ్రహ్మాబాబా ఎవరైనా పిల్లలు బలహీనంగా ఉన్నప్పుడు రాత్రి,పగలు శక్తిని ఇచ్చే విశేష సేవ చేసేవారు. దీని ద్వారా ఆత్మలకి శక్తి అనుభవం అయ్యేది. అదేవిధంగా మనం కూడా రాత్రి కూడా సమయం తీసి శక్తినిచ్చే సేవ చేయాలి. లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి నలువైపుల శక్తి, ప్రకాశం యొక్క ప్రభావం వ్యాపింపచేయాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(15-3-70) బ్రహ్మాబాబా తక్కువ ఖర్చు, ఎక్కువ లాభం ఈ విషయంలో ఉదాహరణ అయ్యి చూపించారు. చిన్న వస్తువుని కూడా వ్యర్థం చేయకూడదు అటువంటివారినే తక్కువ ఖర్చు, ఎక్కువలాభం పొందినవారు అని అంటారు. సమయం, సంకల్పం, శ్వాస వీటితోపాటు అవినాశి జ్ఞానరత్నాల యొక్క ఖజానా అదేవిధంగా స్థూలధనం యొక్క ఖజానా వీటన్నింటిలో తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలం పొందాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(12-7-72) బ్రహ్మాబాబా లౌకిక కుటుంబంలో ఉన్నా కానీ లౌకిక సంబంధం యొక్క సంకల్పం లేక దృష్టి లేక స్మృతి కలలో కూడా ఉండేది కాదు. లౌకిక సంబంధీకులకి దూరంగా లేరు. అలాగే మీరు కూడా కుటుంబంలో ఉంటూ ఇదే స్మృతి మరియు సంకల్పంలో నడిచే ధైర్యం ఉండాలి. నేను నిమిత్తుడిని, ఈ ఆత్మలకి సేవ చేయడానికి నిమిత్తం అయ్యాను అని భావించాలి. గృహస్థీ సంకల్పానికి అతీతం అవ్వాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(13-4-73) కష్టాన్ని సహజంగా చేసుకోవాలన్నా, అంతిమ పురుషార్ధంలో సఫలత పొందాలన్నా - ఫాలోఫాదర్ (బ్రహ్మాబాబాను) అనుసరించాలి. ఈ పాఠం పక్కా చేసుకోవాలి. ఇదే మొదటిపాఠం.ఈ మొదటి పాఠమే అంతిమస్థితిని తీసుకువస్తుంది. అందువలన ఈ పాఠాన్ని

మర్చిపోకండి. అప్పుడే సదాకాలికంగా అచంచలంగా, ఏకీరసంగా అవుతారు. బ్రహ్మాబాబాను అనుసరిస్తూ వెళితే సమయం, శక్తి రెండు రక్షించబడతాయి.

శివపరమాత్మ మహావాక్యం :-(9-5-73) బ్రహ్మాబాబా ఏవిధంగా అయితే తన శరీరం యొక్క విశ్రాంతి సమయాన్ని కూడా తన పట్ల ఉపయోగించకుండా విశ్వకళ్యాణార్థం ఉపయోగించారో అదేవిధంగా మీరు కూడా సర్వశక్తులను విశ్వకళ్యాణం కోసం ఉపయోగించి బాబా సమాన స్థితిని పొందాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(28-6-73) ఫాలోఫాదర్ అంటే అర్థం కేవలం ఈశ్వరీయ సేవాధారిగా అవ్వటం కాదు ప్రతి అడుగు, ప్రతి సంకల్పంలో అనుసరించాలి. బాబా ఏవిధంగా అయితే ఈశ్వరీయ సంస్కారాలు, దివ్యస్వభావం, దివ్యదృష్టి, దివ్యవృత్తి కలిగి ఉండేవారో అదేవిధంగా మనం కూడా తయారవ్వాలి. బాబా యొక్క గుణాలు, కర్తవ్యం మన ముఖం ద్వారా కనిపించినప్పుడే మనం బాబాను అనుసరించినట్లు.

శివపరమాత్మ మహావాక్యం :-(26-4-74) బ్రహ్మాబాబా, మమ్మా నిద్రను కూడా యోగంలోకి మార్చుకున్నారు. అదేవిధంగా ఫస్ట్‌గ్రేడ్ మహారథీలు ఈవిధంగా బాబాను ఫాలోచేయాలి. నిద్ర తక్కువ కావాలి కానీ దానిలో యోగస్థితి అనుభవం కావాలి. ఇదే అష్టరత్నాలలోకి వచ్చేవారి గుర్తు.

శివపరమాత్మ మహావాక్యం :-(30-6-74) బ్రహ్మాబాబా అవ్యక్త శరీరధారి. శరీర బంధనలో లేని కారణంగా చాలా వేగంగా బాబాకి సహయోగి అయ్యారు. వ్యక్తం మరియు అవ్యక్తరూపంలో తేడా ఉంది వ్యక్త శరీరంలో ఉంటే, శరీరానికి సమయం ఇవ్వాలి మరియు అప్పుడప్పుడు కర్మభోగం పట్ల కూడా సర్వశక్తులను ఉపయోగించవలసి ఉంటుంది. వ్యక్త శరీరంలో ఉంటే స్వయంకొరకు, పిల్లలకొరకు మరియు విశ్వంకొరకు ఈ మూడింటిలో సమయం ఉపయోగించేవారు. ఇప్పుడు అవ్యక్త శరీరధారి అయిన కారణంగా స్వయం పట్ల కూడా సమయం ఉపయోగించవలసిన అవసరం లేదు. అందువలన 1. సంపూర్ణత యొక్క తీవ్రగతిని పొందారు 2. స్వయం కొరకు సర్వశక్తులను ఉపయోగించవలసిన అవసరం లేని కారణంగా సేవలో కూడా తీవ్రగతిని పొందారు. 3. వినాశీసాధనాల యొక్క ఆధారం అవసరం లేని కారణంగా సంకల్పశక్తి ద్వారా సేవ చేస్తున్నారు. శరీరం ద్వారా ఎక్కడికైనా వెళ్ళడానికి సమయం, శక్తి కావాలి. కానీ సంకల్పశక్తి ద్వారా చాలా తీవ్రంగా ఎక్కడికైనా చేరుకోవచ్చు. వ్యక్తం మరియు అవ్యక్త స్థితిలో ఇంత తేడా ఉంది. డ్రామానుసారం బ్రహ్మాబాబా అవ్యక్తం అవ్వటంలో కూడా

రహస్యం ఉంది. బ్రహ్మా యొక్క పాత్ర స్థాపనాకార్యంలో అంతిమం వరకు నిర్ణయించబడి ఉంది ఎప్పటివరకు స్థాపనకార్యం సంపన్నమవ్వదో అప్పటివరకు నిమిత్తంగా అయిన బ్రహ్మా యొక్క పాత్ర సమాప్తికాదు. జగత్‌పితకి క్రొత్త జగత్ యొక్క రచనని సంపన్నం చేసే పాత్ర డ్రామాలో నిర్ణయించబడి ఉంది. మనుష్యసృష్టి యొక్క సర్వవంశావళి రచనలో కేవలం బ్రహ్మాకే మహిమ ఉంది అందువలనే గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ అంటారు. ఇప్పుడు కేవలం బ్రహ్మాబాబా యొక్క స్థితి, స్థానం మరియు సేవ యొక్క వేగం పరివర్తన అయ్యింది. కానీ ఇప్పటివరకు బ్రహ్మాకు పాత్ర ఉంది.

శివపరమాత్మ మహావాక్యం :-(10-1-75) సాకార బ్రహ్మాబాబాలో విశేషంగా అలసిపోకుండా జాగృతిజ్యోతిగా ఉండే ముఖ్య ధారణ ఉండేది. మనకి అలసట వస్తే నిద్ర వచ్చేస్తుంది. బ్రహ్మాబాబాలో అలసట ఉండేది కాదు. ఇలా బాబాని అనుసరించి జాగృతిజ్యోతులుగా అవ్వండి.

శివపరమాత్మ మహావాక్యం :-(7-10-75) బ్రహ్మాబాబా ఇప్పుడు సత్య సంకల్పం ద్వారా సేవ చేస్తున్నారు. వాణీ ద్వారా చేసిన సేవ కంటే సత్యమైన సంకల్పంతో చేసిన సేవకి ఎక్కువ ఫలం వస్తుంది. ఇప్పుడు బ్రహ్మాబాబా సేవాబంధన నుండి ముక్తి కాలేదు కర్మబంధన నుండి ముక్తి అయ్యారు. ఇప్పుడు ఇంకా సేవ యొక్క పాత్ర నడుస్తుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(15-10-75) సాకార బ్రహ్మాబాబా నేను ఏ కర్మ చేస్తే నన్ను చూసి అందరు చేస్తారు అనే స్మృతిలో ఉండేవారు. అదేవిధంగా మహారథీలు కూడా శ్రేష్టకర్మకి సింబల్‌గా (గుర్తు), మరియు శాంపిల్‌గా (ఉదాహరణ) అవ్వాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(7-6-77) బ్రహ్మాబాబా మాయ ఎంత ప్రబలంగా ఉన్నా కానీ స్వయాన్ని శక్తివంతంగా తయారు చేసుకున్నారు కానీ భయపడలేదు. మాయాజీత్‌గా, జగత్‌జీత్‌గా అయ్యారు అలాగే ఈ విషయంలో బ్రహ్మాబాబాని అనుసరించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(28-10-75) ఆదిలో బ్రహ్మాబాబాలో బ్రహ్మా రూపానికి బదులు శ్రీకృష్ణుని యొక్క రూపం కనిపించేది అదేవిధంగా ఇప్పుడు శక్తుల ద్వారా సర్వశక్తివంతుడైన శివబాబా కనిపించాలి. ఎవరైతే సదా బాబా స్మృతిలో లీనమై నాది అనేది త్యాగం చేస్తారో అటువంటి వారిలో శివబాబా కనిపిస్తారు.

శివపరమాత్మ మహావాక్యం :-(6-12-75) సాకారబాబాకి అధికారం ఉన్నా కానీ పిల్లల ముందు చిన్నవాడిగానే ఉండేవారు పిల్లలతో కూడా గౌరవంగా మాట్లాడేవారు. ఎప్పుడు, ఎవరిని ఏమి అనలేదు, అధికారం ఉండి కూడా అధికారం చెలాయించలేదు. పరస్పరం సోదరీ, సోదరులుగానే ఉండేవారు. అదేవిధంగా పరస్పరం బ్రాహ్మణ పిల్లలైన మీరు కూడా స్నేహంతో ఉండాలి. ఎవరి లోపాన్ని విన్నా కానీ సంకల్పంలో కూడా స్వీకరించకూడదు. ఎదుర్కోనేశక్తి బ్రాహ్మణ పరివారంలో ఉపయోగించకూడదు. మాయ ముందు ఉపయోగించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-78) ఇప్పుడు బ్రహ్మాబాబా యొక్క పాత్ర పరివర్తన అయ్యింది ఎలాగైతే మీరు సేవాస్థానాలు మార్చుకుంటారో అలాగే బ్రహ్మాబాబా కూడా సేవాస్థానాన్ని మార్చుకున్నారు. రూపం అదే, సేవ అదే. వేయి భుజాలు కలిగిన బ్రహ్మ యొక్క పాత్ర వర్తమాన సమయంలో నడుస్తుంది అందుకే ఈ సాకారసృష్టిలో ఆ రూపానికి మహిమ ఉంది. భుజాలు లేకుండా బాబా ఏమి చేయలేరు. బాబా లేకుండా భుజాలు ఏమి చేయలేరు ఏ కార్యం అయినా బాప్‌దాదా ప్రారంభం చేయకుండా అది సఫలం అవ్వదు.

శివపరమాత్మ మహావాక్యం :- బ్రహ్మాచారి జీవితం అంటే బ్రహ్మ సమానమైన పవిత్ర జీవితం. ఆది నుండి అంతిమం వరకు పవిత్రత అఖండంగా ఉండాలి. మాటిమాటికి ఖండితం అయిపోతే బ్రహ్మాచారి అని అనరు. పవిత్రత ఖండితం అయిపోతే పరమ పూజ్యనీయులుగా కూడా కాలేరు. బాబా సమానంగా అవ్వకపోతే భవిష్యత్తులో కూడా సమీప సంబంధంలోకి రాలేరు.

శివపరమాత్మ మహావాక్యం :-(3-12-79) ఆదిలో దూరంగా ఉన్న ఆత్మలకి కూడా బ్రహ్మాబాబా యొక్క రూపం స్పష్టంగా కనిపించి ఈ స్థానానికి వెళ్ళండి అనే గుర్తు కనిపించేది అదేవిధంగా అంతిమ సమయంలో విశ్వకళ్యాణకారి ఆత్మల యొక్క పాత్ర ఈ విధంగా నడుస్తుంది. దీని కోసం ఆత్మ సర్వబంధనాలతో ముక్తిగా, స్వతంత్రంగా ఉండాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(6-1-79) బ్రహ్మాబాబా మనస్సు, బుద్ధి, సంస్కారాలతో సదా బాబా ముందు సమర్పణ అయ్యారు కనుకనే మహాభాగ్యం పొందే నెంబర్‌వన్ ఫరిస్తాగా మరియు నెంబర్‌వన్ విశ్వమహారాజుగా అయ్యారు అదేవిధంగా సూర్యవంశీయులు కూడా బ్రహ్మాబాబా సమానంగా సర్వస్వత్యాగిగా అయ్యి వర్తమాన సమయంలో ఫరిస్తాగా మరియు భవిష్యత్తులో నెంబర్‌వన్ రాజ్యపదవిని పొందాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(8-1-79) బ్రహ్మాబాబా సదా స్వరాజ్యాధికారిగా ఉండేవారు. స్వయానికి ఆధీనం అయ్యేవారు కాదు. అధికారిగా ఉండేవారు. సంగమయుగంలో స్వరాజ్యం మా జన్మ సిద్ధాధికారం అనే స్మృతితో స్వరాజ్యాధికారిగా ఎవరు అవుతారో వారే సత్యయుగంలో బ్రహ్మాబాబాతో కలిసి రాజ్యం చేస్తారు ఇక్కడ రోజు క్లాసుకు వచ్చే నెంబర్‌వన్ ఈశ్వరీయ విద్యార్థిగా ఉండేవారు అక్కడ కూడా కృష్ణుడితో పాటు చదువుకుంటారు. ఎందుకంటే బ్రహ్మాబాబా నెంబర్‌వన్ ఈశ్వరీయవిద్యార్థి. ఎవరైతే ఇక్కడ బాబా యొక్క గుణాలు మరియు సంస్కారాలకి సమీపంగా ఉంటారో వారు ఉన్నత కుటుంబంలో సమీప సంబంధంలోకి వస్తారు. ఎంతెంతగా ఇక్కడ సమానత ద్వారా సమీపంగా ఉంటారో అంతగా అక్కడ సంబంధంలో సమీపంగా ఉంటారు. ఎంతగా ఇక్కడ బాబాకి సమీపం అయ్యి బాబాని తోడుగా ఉంచుకుంటారో అంత మూలవతనంలో కూడా తోడుగా ఉంటారు మరియు స్వర్గంలో ప్రతి దినచర్యలో తోడుగా ఉంటారు ఇక్కడ మీరు ప్రతిజ్ఞ చేసారు కదా! నీతోనే ఉంటాను, నీతోనే మాట్లాడతాను, నీతోనే తింటాను, ఆడుకుంటాను అదేవిధంగా భవిష్యత్తులో కూడా కృష్ణుడితో ఉదయమే తోటలో ఆడుకుంటారు, నాట్యం చేస్తారు, పాఠశాలలో చదువుకుంటారు, సదా కలిసే ఉంటారు, సదా వెంటే రాజ్యం చేస్తారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-79) బ్రహ్మాబాబాని మీరు ఒంటరిగా వతనవాసిగా ఎందుకు అయ్యారు? అని పిల్లలు శివబాబాను అడుగుతున్నారు. అప్పుడు బాబా చెప్తున్నారు - ఆదిలో స్థాపనాకార్యం కోసం ఒకరే నిమిత్తంగా అయ్యారు. సేవార్థం సర్వస్వత్యాగమూర్తిగా కూడా ఒక్కరే అయ్యారు. దీనిని చూసి పిల్లలు ఫాలోఫాదర్ చేసారు. త్యాగంలో, భాగ్యంలో కూడా బ్రహ్మాబాబాయే మొదటి నెంబర్‌గా అయ్యారు అందువలనే అంతిమంలో కూడా పిల్లలని ఉన్నతంగా చేయటానికి అవ్యక్తంగా చేయటానికి బాబా అవ్యక్తవతనవాసి అయ్యారు. ఈ సాకార ప్రపంచంకంటే ఉన్నతంగా సూక్ష్మలోకంలో ఉన్నారు కనుక ఇప్పుడు మీరు కూడా బాబా సమానంగా అవ్యక్తవతనవాసి అవ్వండి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-79) బ్రహ్మాబాబా మొత్తం జ్ఞానం యొక్క సారాన్ని స్వయంలో ధారణ చేసి పిల్లలకు కూడా అనుసరించేవిధంగా ధైర్యం ఇచ్చారు. సాకారరూపంలో అంతిమంగా 3 అమూల్య మహావాక్యాల యొక్క బహుమతి ఇచ్చారు 1. నిరాకారి 2. నిర్వికారి 3. నిరహంకారి ఈ బహుమతిని స్వరూపంలోకి తీసుకురండి ఈ 3 మాటల ద్వారానే బాబా కర్మాతీతస్థితిని పొందారు అందువలన వీటిని అనుసరించండి బాబా ఎలాగైతే సర్వాత్మల ముందు సర్వగుణాల యొక్క స్థంభంగా అయ్యారో అదేవిధంగా మీరు కూడా విశ్వంలో ధర్మాత్మల ముందు, సర్వాత్మల ముందు ఆదిపిత సమానంగా శక్తి మరియు శాంతి స్థంభంగా అవ్వండి.

శివపరమాత్మ మహావాక్యం :-(14-4-83) బ్రహ్మాబాబాకి పిల్లలు పురుషార్థం చేస్తూ సహించడం చూసి పిల్లలందరిని ఇప్పుడే వతనానికి తీసుకువెళ్ళిపోవాలి అనే సంకల్పం వస్తుంది మరి మీరు వతనానికి ఎగరగలరా? ఏ త్రాళ్ళు బంధించడం లేదు కదా! బాప్‌దాదా అయితే ఒక్క సెకనులో ఎగిరిపోగలరు. మీరు కూడా బంధనాలను తొలగించుకుంటే సహజంగా ఎగరగలరు.

శివపరమాత్మ మహావాక్యం :-(24-4-83) బ్రహ్మాబాబా జన్మతోనే సదా పవిత్రంగా అవ్వండి, యోగిగా అవ్వండి, శ్రేష్టంగా అవ్వండి, సుఖ,శాంతి స్వరూపులుగా అవ్వండి ఇలా బాబా ప్రతి రోజు జోలపాట పాడుతున్నారు. బాబా స్మృతి అనే ఒడిలో పాలన చేస్తున్నారు. సదా సంతోషం యొక్క ఊయలలో ఊపుతున్నారు. కనుక ఇటువంటి విశేష జీవితాన్ని సదా స్మృతిలోఉంచుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :-(1-6-83) బ్రహ్మాబాబాకి పిల్లలపై విశేష స్నేహం ఉంది. పిల్లలని హద్దు నుండి బేహద్‌లోకి తీసుకువెళ్ళడానికే బ్రహ్మాబాబా అవ్యక్తం అయ్యారు. బ్రహ్మాబాబాకి పిల్లలందరిపై ఒకే శుభ ఆశ ఉంది - పిల్లలందరు నా సమానంగా బేహద్ కిరీటధారులుగా అయ్యి నలువైపుల ప్రత్యక్షత యొక్క ప్రకాశం మరియు శక్తిని వ్యాపించేయాలి అని. ఆ శక్తి ద్వారా సర్వాత్మలలో నిరాశ నుండి ఆశాకిరణాలు కనిపించాలి. ఈ భూమిపైనే సూర్యుడు, చంద్రుడు, నక్షత్రమండలం అనుభవం అవ్వాలి. వైజ్ఞానికులు విజ్ఞానం ఆధారంగా ఆకాశము యొక్క నక్షత్రమండలాన్ని అనుభవం చేయిస్తున్నారు అదేవిధంగా ఈ భూమిపై పిల్లల యొక్క చైతన్య నక్షత్రమండలం అందరికీ అనుభవం అవ్వాలి. ఇప్పుడు బ్రహ్మాబాబా యొక్క ఈ శుభ ఆశను పూర్తి చేయాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(1-6-83) బ్రహ్మాబాబాలో ఒక విశేషత విశేషంగా ఉండేది ఎప్పుడో అనేవారు కాదు ఇప్పుడే చేయాలి అనేవారు. ఎప్పుడో అనే మాట వినే మరియు వినిపించే సంస్కారం ఉండకూడదు. ఏ విషయంలోనైనా స్వపరివర్తనలోనైనా, విశ్వపరివర్తనలోనైనా ఎప్పుడో అనే మాటను మార్చి ఇప్పుడే అనే దానిని ప్రత్యక్ష జీవితంలోకి తీసుకురావాలి. ఈ ఉత్సాహం సదా బ్రహ్మాబాబాలో ఉండేది కనుక బ్రహ్మాబాబాను అనుసరించండి.

శివపరమాత్మ మహావాక్యం :-(27-12-83) బ్రహ్మాబాబా కూడా సదా పిల్లలకి చెప్తున్నారు - సమయప్రమాణంగా బాబా నుండి శ్రీమతం ఏ రూపంలో లభిస్తుందో ఆ సమయంలోనే ఆ రూపంలోనే ప్రత్యక్షంలోకి తీసుకురండి అని అప్పుడే నా సమానంగా మహాపుణ్యాత్మగా అయ్యి నెంబర్‌వన్‌లోకి

వస్తారు. బ్రహ్మాబాబా మరియు జగదాంబసరస్వతి ఇద్దరు మొదటి రాజ్యాధికారులు వీరద్దరు ఆలోచించిన వెంటనే చేసేవారు ఇది చేసిన తర్వాత అది చేస్తాను అని ఆలోచించలేదు. ఇలా విశేషంగా తల్లి, తండ్రిని అనుసరించేవారు మహాపుణ్యాత్మగా అవుతారు.

శివపరమాత్మ మహావాక్యం :-(27-12-83) బ్రహ్మాబాబా సాకారసృష్టి యొక్క రచయిత. సాకారరూపంలో పాలన యొక్క పాత్రను అభినయించారు కనుక సాకారరూపంలో పాత్ర అభినయించే పిల్లలంటే విశేష స్నేహం ఉంది. ఎవరిలో విశేష స్నేహం ఉంటుందో వారి బలహీనతను తమ బలహీనతగా భావిస్తారు అలాగే బ్రహ్మాబాబాకి పిల్లల యొక్క బలహీనతను చూసి స్నేహం వస్తుంది. పిల్లలు ఇప్పుడిప్పుడే సదా శక్తిశాలి అయ్యి, సదా తీవ్రపురుషార్థంతో సదా ఎగిరే కళలో ముందుకు వెళ్ళిపోవాలి శ్రమనుండి ముక్తులవ్వాలని ఆలోచిస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క నయనాలలో పిల్లలు నిండియున్నారు. అందువలనే మాటిమాటికి నా పిల్లలు - నా పిల్లలు అంటున్నారు. ఇది చూసి శివబాబా నవ్వుకుంటున్నారు. మీరు బ్రహ్మకే పిల్లలుగా అయ్యారు అందువలనే మీ ఇంటి పేరు కూడా బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమార్ అని పెట్టుకున్నారు. శివకుమారీ, కుమార్ అని అనరు కదా! శివబాబా అయితే ఈ సమయంలోనే తోడుగా ఉంటారు. కానీ సాకారరూపంలో పాత్ర బ్రహ్మాబాబాకే ఉంది.

శివపరమాత్మ మహావాక్యం :-(16-2-85) ఏ ఘడియలో అయితే బ్రహ్మాబాబాలో శివబాబా ప్రవేశించారో ఆ ఘడియ బ్రహ్మాబాబాతో పాటు అనన్య పిల్లల యొక్క జన్మ కూడా జరిగింది. అందువలనే బ్రహ్మాబాబా దివ్యజన్మ యొక్క తిథి, వేళ, రేఖ మరియు శివబాబా అవతరణ రెండూ ఒక్కటే. శివబాబా, బ్రహ్మాబాబాని తన సమానంగా చేసారు. సమానత కారణంగానే కంబైండ్‌రూపం అయ్యారు. అందువలనే బాప్‌దాదాలు ఇద్దరు కలసి మాట్లాడతారు. వేరుగా కాదు. అలాగే బ్రాహ్మణాత్మలు కూడా బాప్‌దాదాతో పాటు వెనువెంట బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులుగా అవతరించారు.

శివపరమాత్మ మహావాక్యం :-(24-3-85) బ్రహ్మాబాబా యొక్క విశేషత- తక్షణమే (వెంటనే) దానం చేసారు. ఎప్పుడు ఆలోచించలేదు వెంటనే దానంచేసి మహాపుణ్యం సంపాదించుకున్న కారణంగా నెంబర్‌వన్ మహాన్ ఆత్మగా అయ్యారు. ఆ మహానాత్మకే బాలరూపంలో కృష్ణుడుగా నెంబర్‌వన్ పూజ జరుగుతుంది. యువరూపంలో రాధా,కృష్ణులుగా కూడా పూజ జరుగుతుంది మరియు గోపికల రూపంలో మహిమ మరియు పూజ కూడా జరుగుతుంది. తర్వాత లక్ష్మీ,నారాయణుల రూపంలో కూడా పూజ జరుగుతుంది. ఒకే ఉన్నత ఆత్మకి ఇలా రకరకాల ఆయుష్షుల రూపంలో, రకరకాల చరిత్రల రూపంలో

మహిమ మరియు పూజ జరుగుతుంది. రాధకి కూడా మహిమ ఉంది కానీ రాధని ఎప్పుడు ఊయలలో ఊపలేదు.  కృష్ణుడుని ఊపుతారు, ప్రేమిస్తారు. రాధ కూడా వెంట ఉన్న కారణంగా పేరు ఉంటుంది. అయినప్పటికీ మొదటినెంబర్‌కి, రెండవనెంబర్‌కి తేడా ఉంటుంది. బ్రహ్మాబాబా మహాపుణ్యంచేసి మహాపుణ్యాత్మ నుండి మహాపూజ్య ఆత్మగా అయ్యారు.

శివపరమాత్మ మహావాక్యం :-**(30-3-85)** బ్రహ్మాబాబా త్యాగం ద్వారా వచ్చిన భాగ్యాన్ని కూడా త్యాగం చేసారు. ఒకవేళ ఎవరు అయినా ప్రేమతో అయినా, ప్రాప్తికోసం అయినా బ్రహ్మాబాబాను మహిమ చేస్తే వారికి కూడా శివబాబా స్మృతిని ఇప్పించేవారు. బ్రహ్మ నుండి వారసత్వం లభించదు, బ్రహ్మ యొక్క ఫోటో పెట్టుకోకూడదు. బ్రహ్మయే అన్నీ అని భావించకూడదు అని చెప్పేవారు. దీనినే త్యాగం ద్వారా వచ్చిన భాగ్యాన్ని కూడా త్యాగం చేసి, సేవలో నిమగ్నం అవ్వటం అంటారు. ఇలా డబల్ మహాదాని అయ్యారు.

శివపరమాత్మ మహావాక్యం :-**(14-12-85)** తండ్రిని అనుసరించటం అంటే సదా మీ బుద్ధిని రెండు స్థితులలో స్థితులు చేయండి. శివబాబాని అనుసరించడానికి సదా అశరీరి అవ్వండి, విదేహి అవ్వండి, నిరాకారి అవ్వండి. దాదా అంటే బ్రహ్మాబాబాని అనుసరించడానికి సదా అవ్యక్తస్థితిలో, ఫరిస్తాస్థితిలో, ఆకారీస్థితిలో ఉండండి. ఈ రెండు స్థితులలో స్థితులు అవ్వడమే తండ్రిని అనుసరించటం. లౌకిక జీవితంలో చిన్నతనంలో తల్లి,తండ్రుల వ్రేలు పట్టుకుని నడుస్తారు తర్వాత గృహస్థీ అయినప్పుడు భార్యా,భర్తలు ఒకరి వెనుక ఒకరు అనుసరించాలి అని నేర్పిస్తారు ఆ తర్వాత వృద్ధాప్యంలో గురువులని అనుసరిస్తారు అంటే లౌకిక జీవితంలో కూడా ఆది నుండి అంతిమం వరకు అనుసరించడాన్ని నేర్పుతారు. పారలౌకిక తండ్రి కూడా ఇదే సహజ విషయం యొక్క సాధన చెప్తున్నారు. ఏమి చేయను? ఎలా చేయను? ఇలా చేయాలా? అలా చేయాలా? అనే విస్తారం నుండి విడిపిస్తున్నారు. అన్ని ప్రశ్నలకు ఒకే విషయం యొక్క జవాబు - తండ్రిని అనుసరించండి.

శివపరమాత్మ మహావాక్యం :-**(19-2-85)** సాకార రూపంలో నిమిత్తంగా అయ్యి నేర్పించడానికి పూర్తిగా **84** జన్మలు తీసుకున్న బ్రహ్మ యొక్క ఆత్మ నిమిత్తం అయ్యింది. **1.** కర్మ చేస్తూ కర్మ బంధన నుండి ముక్తి అయ్యి కర్మ సంబంధాన్ని నిలుపుకోవడంలో, **2.** దేహంలో ఉంటే విదేహి స్థితిలో స్థితులు అవ్వడంలో, **3.** మనస్సు  యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండే స్థితిలో, **4.** ధనం యొక్క ఒకొక్క నయాపైసా సఫలం చేయడంలో సాకార బ్రహ్మ సాకార జీవితంలో నిమిత్తంగా అయ్యారు. కర్మ

బంధన నుండి ఆత్మ కర్మాతీతంగా అయ్యేటందుకు ఉదాహరణ అయ్యారు. కనుక సాకార జీవితాన్ని అనుసరించడం సహజం కదా! ఇదే తండ్రిని అనుసరించే పాఠం.తనువు, మనస్సు, ధనం యొక్క ఏ ప్రశ్నలకి అయినా సమాధానం - బ్రహ్మాబాబా యొక్క జీవితం.

శివపరమాత్మ మహావాక్యం :-**(19-12-85)** ఈ రోజుల్లో వైజ్ఞానికులు ప్రతీ ఒక్క ప్రశ్నకి సమాధానం కంప్యూటర్ ద్వారా అడుగుతున్నారు ఎందుకంటే మనుష్యుల బుద్ధి కంటే కంప్యూటర్ యదార్ధంగా పనిచేస్తుంది.వస్తువుని తయారు చేసిన మనుష్యుల కంటే వారి ద్వారా తయారైన వస్తువు యదార్ధంగా ఉంది అదేవిధంగా శాంతిసేనకు బ్రహ్మాబాబా జీవితమే యదార్ధ కంప్యూటర్. అందువలన ఎలా మరియు ఎందుకు అనే ప్రశ్నలు అడగడానికి బదులు బ్రహ్మాబాబా జీవితం అనే కంప్యూటర్‌లో చూడండి. ప్రశ్నలు ఉన్నవారు అలజడి బుద్ధితో ఉంటారు అందువలనే ప్రశ్నార్ధకం వంకరగా ఉంటుంది. ప్రసన్నతకి గుర్తు - బిందువు. బిందువు వంకరగా ఉంటుందా? అన్ని వైపులా ఒకేలా ఉంటుంది. ఏ వైపు నుండి చూసినా స్పష్టంగా ఉంటుంది. ప్రసన్న చిత్త్ అంటే ఏకీరసస్థితిలో ఒకే బాబాని అనుసరించేవారు. చివరకి సారం ఏమిటి? సాకార బ్రహ్మాబాబా లేదా ఆకారీ బ్రహ్మాబాబాని ఫాలో చేయండి. (స్థూలం, సూక్ష్మం) బ్రహ్మాబాబాని ఫాలో చేయండి లేదా శివబాబాని ఫాలో చేయండి. ఏదైనా కానీ మాట ఒక్కటే - ఫాలో ఫాదర్. అందువలనే బ్రహ్మాకి మహిమ ఉంది - బ్రహ్మా వందే జగద్గురు అని. ఎందుకంటే పిల్లలు అనుసరించడానికి సాకార రూపంలో బ్రహ్మాయే సాకార విశ్వానికి నిమిత్తం అయ్యారు. మీరందరూ మిమ్మల్ని మీరు శివకుమార్, శివకుమారి అనడంలేదు. బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారి అంటున్నారు. సాకార రచనకి నిమిత్తంగా, సాకార శ్రేష్టజీవితానికి ఉదాహరణగా బ్రహ్మాయే అవుతారు. సద్గురువు శివబాబాయే అయినప్పటికీ చదువు చదివించేవారిని కూడా గురువు అంటారు అలాగే మొత్తం ప్రపంచానికి శిక్షణ ఇచ్చేటందుకు బ్రహ్మా నిమిత్తం అయ్యారు. కనుక ప్రతీ కర్మలో బాబాని అనుసరించండి. ఈ లెక్కతోనే బ్రహ్మాని జగద్గురు అని అంటారు. అందువలన జగత్ బ్రహ్మా అని నమస్కారం చేస్తారు. జగత్‌కి తండ్రి అని బిరుదు బ్రహ్మాకే ఉంది. విష్ణువు లేక శంకరుడిని ప్రజాపిత అనరు.

శివపరమాత్మ మహావాక్యం :-**(18-2-86)** ఆదిలో బ్రహ్మాబాబాని నడుస్తూ, తిరుగుతూ సాధారణ రూపంలో చూసారా? లేక కృష్ణుని రూపంలో చూసారా? సాధారణ రూపం చూస్తూ కూడా కనిపించేది కాదు. ఈ అనుభవం చేసుకున్నారు కదా! నడుస్తూ, తిరుగుతూ కృష్ణుడిని అనుభవం చేసుకునేవారు. ఆదిలో బ్రహ్మాబాబాలో ఈ విశేషత చూసారు. ఆదిలో సేవ చేయడానికి ఎక్కడికి వెళ్ళినా అందరు దేవతలుగా అనుభవం చేసుకునేవారు. దేవతలు వచ్చి మాకు చెప్తున్నారు అని అనుభవం చేసుకునేవారు.

అందరి నోటి నుండి వీరు అలౌకిక వ్యక్తులు అనే మాట వచ్చేది. దేవతలు అనే భావన కలిగి అందరు ఆకర్షితం అయ్యేవారు ఇలా సేవ యొక్క వృద్ధికి నిమిత్తం అయ్యారు. ఆదిలో అతీతస్థితి అనే విశేషత ఉండేది మరియు దేవతాస్థితి యొక్క విశేషత ఉండేది. అలాగే అంతిమంలో కూడా అదే శక్తి మరియు మెరుపు అనుభవం చేసుకుంటారు. అప్పుడు ప్రత్యక్షత యొక్క నగాధా మ్రోగుతుంది. ఇప్పుడు కొద్ది సమయం మిగిలి ఉంది కనుక నిరంతరయోగి, నిరంతర సేవాధారి, నిరంతర సాక్షాత్కార స్వరూపులుగా అయ్యి బాబా సమానంగా అవ్వండి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-2-86) ఆదిలో సేవలో దేవతా రూపాన్ని, శక్తి రూపాన్ని చూసి పతిత ఆత్మలకి కూడా పావనంగా అవ్వాలనే కోరిక కలిగేది. ఎదురుగా వచ్చిన పతిత ఆత్మలు కూడా పావనంగా అయిపోయేవారు అలాగే సమస్య అనేది మన ఎదురుగా రాగానే అది సమాధానరూపంగా అయిపోవాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(7-3-86) బ్రహ్మాబాబా మొట్టమొదట ఏమి అడుగు వేశారు? నేను మరియు నాది అనేది సమర్పణ చేశారు. సాధారణ భాషలో కూడా ప్రతి విషయంలో నేను అనే మాటకి బదులు బాబా అనే మాట వినిపించేది. నేను అనే మాట వచ్చేది కాదు. బాబా చేయిస్తున్నారు అని అనేవారు కానీ నేను చేస్తున్నాను అనేవారు కాదు. బాబా నడిపిస్తున్నారు అని అనేవారు. నేను చెప్తున్నాను అనేవారు కాదు. బాబా చెప్తున్నారు అనేవారు. హద్దులోని వ్యక్తి, వైభవాలతో తగుల్పాటు ఉండటమే - నాది అనే భావన. నాది అనేది సమర్పణ చేయటమే బలి అవ్వటం.

శివపరమాత్మ మహావాక్యం :-(29-3-86) బ్రహ్మ యొక్క రచన రెండు రకాలుగా మహిమ చేయబడుతుంది. 1. బ్రహ్మ నోటి ద్వారా బ్రాహ్మణులు వచ్చారు. 2. బ్రహ్మ తన సంకల్పం ద్వారా సృష్టిని రచించాడు. బ్రహ్మాబాబా ఎంత సమయం శ్రేష్టశక్తిశాలి సంకల్పం చేసారు? బాప్‌దాదాలు ఇద్దరు కానీ రచనని శివుని రచన అని అనరు అవ్వడానికి శివవంశీయులే కానీ శివకుమారీ, కుమారులు అనరు బ్రహ్మాకుమారీ, కుమారులు అంటారు. బ్రహ్మ విశేష శ్రేష్ట సంకల్పం ద్వారా మేల్కొల్పారు. రచన రచించారు. సంకల్పం యొక్క రచన కూడా తక్కువైనది కాదు. శక్తిశాలి సంకల్పం ద్వారానే రకరకాల పరదాల వెనుక దాగి ఉన్న పిల్లలని పరివారంలోని తీసుకుని వచ్చారు. ఉన్నతమైన, శక్తిశాలి సంకల్పం మీకు ప్రేరణని ఇచ్చింది. సమీపంగా తీసుకువచ్చింది. శక్తిశాలి సంకల్పం యొక్క రచన యొక్క శక్తి కూడా కొందరికి అనుభవం ఉంది - బుద్ధికి విశేష ప్రేరణ లభించింది, సమీపంగా

తీసుకువచ్చింది అని చెప్పేవారు. బ్రహ్మ యొక్క శక్తిశాలి సంకల్పం కారణంగానే బ్రహ్మ యొక్క చిత్రం చూడగానే చైతన్యత అనుభవం అవుతుంది. అందువలన బాప్‌దాదా రచనని చూసి సంతోషిస్తున్నారు. ఇంకా సమయం ముందుకి వెళ్ళే కొలది ఇంకా శక్తిశాలి రచన యొక్క ఫలం కనిపిస్తుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(6-9-86) స్థాపన ఆదిలో నలువైపుల బ్రహ్మ మరియు శ్రీకృష్ణుని సాక్షాత్కారం చేసుకునేవారు ఇంట్లో కూర్చుని ఉండగానే దూరదూరాలకు నలువైపుల సాక్షాత్కారాలు జరిగేవి ఈయన ఎవరు? ఇలా కనిపిస్తుంది ఏమిటి? అనేది అర్థం చేసుకోవడానికి వారికి చాలా ధ్యాస వెళ్ళేది. అలాగే ఇప్పుడు అంతిమంలో నలువైపుల జ్యోతి స్వరూపం మరియు పిల్లలందరి మెరుపు కనిపిస్తుంది. అప్పుడు అందరికి స్వతహాగానే దీనివైపు ధ్యాస వస్తుంది. ఫరిస్తాస్థితిని సహజంగా మరియు స్వతహాగా అనుభవం చేసుకోవాలి అప్పుడే సాక్షాత్తు ఫరిస్తా రూపం సాక్షాత్కారంలో కనిపిస్తుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(11-4-86) బ్రహ్మాబాబా అంతిమసమయ స్థితిలో ఉపరామ్ (అతీత) మరియు పరోపకారి ఈ రెండు విశేషతలు సదా కనిపించేవి. స్వయం కొరకు ఏమి స్వీకరించలేదు. ఉండే స్థానాన్ని స్వీకరించలేదు, గౌరవాన్ని, వస్తువులని స్వీకరించలేదు. స్థూలంగా మరియు సూక్ష్మంగా కూడా పిల్లలని ముందుంచేవారు దీనినే పరోపకారి స్థితి అంటారు ఇదే సంపన్నతకి మరియు సంపూర్ణతకి గుర్తు. ప్రేమకి గుర్తు - ప్రియమైన బాబా ఏది చెప్తారో అది చేసి చూపించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(11-4-86) సేవలో నిమిత్తమైన వారికి కూడా కష్టం ఇవ్వకూడదు. మన సోమరితనంతో ఎవరినీ శ్రమ పెట్టకూడదు. మీ వస్తువులని మీరు సంభాళించుకోవటం ఇది కూడా జ్ఞానం. బ్రహ్మాబాబా ఏమి చెప్పేవారో జ్ఞాపకం ఉంది కదా - ఒకవేళ మీరు ఈ రోజు సోమరితనంతో చిన్న రుమాలు పోగొట్టుకున్నా ఒకనాడు మిమ్మల్ని మీరు కూడా పోగొట్టుకుంటారు అని అనేవారు.

శివపరమాత్మ మహావాక్యం :-(31-3-86) ఎంతగా యజమాని స్థితి యొక్క నషా ఉంటుందో అంతగా విశ్వసేవాధారి సంస్కారం సదా నిండి ఉండాలి. రెండూ సమానంగా ఉండాలి ఇదే బాబా సమానంగా యజమాని అవ్వటం. బాబా సమానంగా అవ్వటం అంటే సంకల్పం, మాట, కర్మ, సంబంధం అన్నింటిలో బాబా సమానస్థితి ఉండాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(16-12-85) ఎలా అయితే దేహధారులు కలుసుకున్నప్పుడు చేయిచేయి కలుపుకుంటారో అలాగే సంకల్పంలో, మాటలో, సంస్కారంలో బాబా సమానంగా ఉన్నవారే బాబాకి కుడిభుజాలు, బాబా సంకల్పమే కుడిభుజం అయినవారి సంకల్పం అంటే వారిలో వ్యర్థ సంకల్పాలు ఉండవు సదా సమర్ధ సంకల్పాలే ఉంటాయి మాటలో కూడా బాబా సమానంగా అంటే సదా సుఖదాయి మాటలు, మధురమైన మాటలు మాత్రమే మాట్లాడతారు. మహావాక్యాలు వలె మాట్లాడతారు. సాధారణ మాటలు మాట్లాడరు. అదేవిధంగా సంస్కారం బాబాతో కలవడం అంటే సదా ఉదారంగా, కళ్యాణకారిగా, నిస్వార్ధిగా ఉంటారు ఇలా విస్తారం అయితే చాలా ఉంటాది. కానీ సారరూపంలో చెప్పాలంటే బాబా సంస్కారాలే కుడిభుజాల సంస్కారాలు ఇలా బాబా సమానంగా ఎంతవరకు అయ్యాను అని పరిశీలించుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-3-86) వర్తమాన సమయంలో బ్రహ్మాబాబా అవ్యక్తరూపధారి అయ్యి సంకల్పశక్తి ద్వారా మనల్ని అందరినీ పాలన చేస్తున్నారు. సేవ యొక్క వృద్ధి కొరకు సహయోగి అయ్యి ముందుకి తీసుకువెళ్తున్నారు. ఈ విశేష సేవ శుద్ధ సంకల్పాల శక్తి ద్వారా నడుస్తుంది. కనుక బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం ఈ విశేషతను మీలో ధారణ చేయాలి శుద్ధ సంకల్పాల శక్తిని పెంచుకోవాలి అంటే మురళి యొక్క ప్రతి విషయాన్ని శక్తి రూపంలో జమ చేసుకోవాలి మరియు కార్యంలో ఉపయోగించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-3-86) బాబా సమానంగా అవ్వడం అంటే తీసుకోవాలి అనే భావన ఉండకూడదు స్నేహం లభిస్తే స్నేహి అవుతాము, గౌరవం ఇస్తే గౌరవం ఇస్తాను అని అనకూడదు దాత అయిన శివబాబా యొక్క సంతానం అయిన నేను ఇవ్వాలి అని సంకల్పం పెట్టుకోవాలి, తీసుకోవాలి అనే భావన పెట్టుకోకూడదు. శ్రేష్టకర్మ చేస్తూ ఇతరుల నుండి ఫలం పొందాలనే భావన పెట్టుకోకూడదు. శ్రేష్టకర్మ యొక్క ఫలం శ్రేష్టంగానే ఉంటుంది. ఈ జ్ఞానం మీకు తెలుసు అయినా కానీ చేసే సమయంలో ఫలం యొక్క సంకల్పం ఉండకూడదు. వరదానం పొందాలంటే 1. సదా దాత అయ్యి ఉండాలి 2. విఘ్నవినాశకులుగా కావాలి. సంబంధ, సంపర్కాలలో సఫలత పొందడానికి కలుపుకునే శక్తి ఉండాలి. సాగరుని పిల్లలు కదా సాగరుని విశేషతయే సమానత. ఎవరిలో కలుసుకునే శక్తి ఉంటుందో అదే శుభభావనను మరియు కళ్యాణం యొక్క కామనను తీసుకువస్తుంది కనుక ఈ రెండు విశేషతలు సదా కర్మలోకి తీసుకురావాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(20-2-87) బ్రహ్మాబాబాని అనుసరించడం అంటే బ్రహ్మాచారి అవ్వాలి. బ్రహ్మాచారి అంటే బ్రహ్మ యొక్క ఆచరణలో నడిచేవారు. వారినే ఫాలోఫాదర్ ( తండ్రిని అనుసరించేవారు) అని అంటారు ఎందుకంటే బ్రహ్మాబాబానే అనుసరించాలి.స్థితిలో శివబాబా సమానంగా అవ్వాలి కానీ ఆచరణలో మరియు కర్మలో బ్రహ్మాబాబాను అనుసరించాలి. ప్రతి అడుగులో బ్రహ్మాచారిగా అవ్వాలి. బ్రహ్మచర్యవ్రతం సదా సంకల్పం మరియు స్వప్నంలో కూడా ఉండాలి.పవిత్రత అంటే - సదా బాబాని తోడుగా చేసుకోవాలి మరియు సదా బాబా యొక్క సాంగత్యంలో ఉండాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(20-2-87) బ్రహ్మాబాబా యొక్క మాటలు అధికారరూపంలో ఉండేవి కానీ ఎప్పుడు ఆ అధికారం యొక్క మాటలలో అహంకారం రాలేదు. మురళి వినిపించే సమయంలో చాలా అధికారంతో వినిపించేవారు కానీ అభిమానంతో కాదు. అధికారం యొక్క మాటలలో స్నేహం, నిర్మాణత, నిరహంకారం నిండి ఉండేవి, అధికారం యొక్క మాటలు ప్రియమనిపిస్తాయి కేవలం ప్రియమే కాదు ప్రభావశాలిగా ఉంటాయి కనుక సేవలో మరియు కర్మలో బ్రహ్మాబాబాను అనుసరించండి ఎందుకంటే సాకార ప్రపంచంలో ఉదాహరణ " బ్రహ్మాబాబా" ఏవిధంగా అయితే బ్రహ్మాబాబా యొక్క ప్రతి కర్మలో, సేవలో, ముఖం ద్వారా, నడవడిక ద్వారా నడుస్తూ, తిరుగుతూ అధికారి స్వరూపాన్ని చూసారో అదేవిధంగా బ్రహ్మాబాబాను అనుసరించే వారిలో కూడా స్నేహం మరియు అధికారం, నిర్మాణత యొక్క సమానత కనిపించాలి. స్నేహం ఇస్తూ అధికారం మాయమైపోవటం, అధికారం కనిపిస్తే స్నేహం మాయమైపోవటం ఈవిధంగా ఉండకూడదు. బ్రహ్మాబాబా మురళి వినిపించే సమయంలో పిల్లలూ అనేవారు కానీ అధికారం చూపించేవారు అంటే స్నేహంతో పిల్లలూ! అని అంటూ అధికారంతో శిక్షణ ఇచ్చేవారు. సత్యజ్ఞానాన్ని కూడా ప్రత్యక్షం చేసేవారు మరియు పిల్లలూ, పిల్లలూ అంటూనే క్రొత్తజ్ఞానాన్ని మొత్తం స్పష్టం చేసేవారు దీనినే సత్యత యొక్క అధికారం మరియు స్నేహం యొక్క బేలన్స్(సమానత) అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-11-87) బ్రహ్మాబాబాలో సంపూర్ణతకి సమీపంగా చేరుకున్న దానికి గుర్తు కనిపించేది - సేవలో ఉంటూ, సమాచారం వింటూ వింటూ ఏకాంతవాసి అయ్యేవారు. ఒక గంట యొక్క సమాచారాన్ని కూడా 5 నిమిషాలలో సారం గ్రహించి పిల్లలని కూడా సంతోషపరిచేవారు మరియు తన అంతర్ముఖి మరియు ఏకాంతవాసి స్థితిని కూడా అనుభవం చేసుకునేవారు.సంపూర్ణతకు గుర్తు - అంతుర్ముఖి మరియు ఏకాంతవాసి స్థితిని నడుస్తూ, తిరుగుతూ, అన్నీ వింటూ మరియు అన్నీ చేస్తూ కూడా అనుభవం చేసుకున్నారు. మరి బ్రహ్మాబాబాని అనుసరించటం లేదా? బ్రహ్మాబాబా కంటే

ఎక్కువ బాధ్యతలు ఎవరికైనా ఉన్నాయా? బ్రహ్మాబాబా ఎప్పుడు నేను చాలా బిజీగా (హడావడి) ఉన్నాను అని అనలేదు. కానీ పిల్లల ముందు ఉదాహరణ అయ్యారు. ఇప్పుడు సమయప్రమాణంగా ఈ అభ్యాసం అవసరం.

శివపరమాత్మ మహావాక్యం :- బ్రహ్మాబాబా ధైర్యం ద్వారా బాబా యొక్క సహాయాన్ని పొంది నెంబర్‌వన్ అయ్యారు. ఎందుకంటే ధైర్యం ఉన్న పిల్లలకే శివబాబా సహాయం చేస్తారు. ఇది డ్రామాలో కర్మల యొక్క గుహ్యగతి. ఒకవేళ ఈ విధి విధానం లేకపోతే అందరు మొదటి విశ్వమహారాజు అయిపోతారు. మొదటి నెంబర్ పొందే విధానం ఈ విధి వలనే తయారయ్యింది. లేకపోతే కనుక అందరు శివబాబాను నిందిస్తారు - బ్రహ్మనే మొదటి నెంబర్‌గా ఎందుకు చేసావు? మేము కూడా అవుతాము కదా! అని. అందువలన డ్రామానుసారం ఈ ఈశ్వరీయ విధానం తయారయ్యి ఉంది. ఒక అడుగు ధైర్యానికి కోటానుకోట్ల సహాయం లభిస్తుంది. సహాయసాగరుడు శివబాబా సహాయం ఇవ్వడానికి నిమిత్తమై ఉన్నా కానీ డ్రామానుసారం ఈ విధానం యొక్క విధి నిర్ణయించబడి ఉంది. కనుక ఎంత కావాలంటే అంత ధైర్యం పెట్టుకోండి, సహాయం తీసుకోండి దీనిలో లోటు లేదు ఒక సంవత్సరం పిల్లలైనా, అయిదు సం॥ల పిల్లలైనా, బాబాకి సమర్పణ అయినా లేక కుటుంబంలో ఉంటున్నా అధికారం సమానం కానీ ఈ విధి ద్వారానే ప్రాప్తి లభిస్తుంది కనుక ఈ ఈశ్వరీయవిధానాన్ని అర్థం చేసుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :- **(18-12-87)** ఎవరైతే బ్రహ్మాబాబాని అనుసరిస్తారో వారికి బాబా నుంచి ఆశీర్వాదాలు లభిస్తాయి. ఎందుకంటే వారు బాబా యొక్క ఆజ్ఞాకారి అయ్యి బ్రహ్మాబాబాను అనుసరించిన కారణంగా ప్రత్యక్షఫలంగా ఆశీర్వాదాలు లభిస్తాయి.

శివపరమాత్మ మహావాక్యం :- **(22-12-87)** బ్రహ్మాబాబా సదా పిల్లలను ముందు ఉంచేవారు సదా మమ్మాని (జగదంబసరస్వతి), పిల్లలను ముందు ఉంచేవారు. మమ్మా మరియు పిల్లలు నాకంటే తెలివైనవారు అని చెప్పేవారు. ఇది ఉదారత యొక్క భాష. ఉదారత అంటే ఇతరులను ముందు ఉంచటం " మొదట మీరు " అనాలి. నేను, నేను అనటం కాదు. ఎక్కడ ఉదారత ఉంటుందో అక్కడ స్వయం ముందు ఉండాలనే కోరిక ఉండదు. దీని ద్వారా డ్రామానుసారం స్వతహాగానే ఫలం లభిస్తుంది. ఎంత స్వయం కోరిక అంటే ఏమిటో తెలియని విధంగా ఉంటారో అంత బాబా మరియు పరివారం మంచిగా, యోగ్యంగా భావించి వారిని ముందు పెడతారు. కనుక మనస్సుతో " మొదట మీరు " అనేవారు ఎప్పుడు వెనుక ఉండరు.

శివపరమాత్మ మహావాక్యం :- (31-12-87) బాబా కూడా చెప్తున్నారు - బ్రహ్మాబాబా యొక్క ప్రతి అడుగుపై అడుగు వేయండి అని. క్రొత్త మార్గమేమీ కనిపెట్టకండి. ప్రతి అడుగుపై అడుగు వేయాలి. బ్రహ్మాబాబాని కాపీ చేయండి.ఈ తెలివైతే ఉంది కదా! ఎందుకంటే బాబా మరియు దాదా ఇద్దరు మిమ్మల్ని వెంట తీసుకువెళ్ళడానికి ఆగారు. నిరాకారి బాబా పరంధామనివాసీయే కానీ సంగమయుగంలో సాకారపాత్ర అభినయించాల్సి వస్తుంది కదా! అందువలనే ఈ కల్పంలో మీ పాత్ర పూర్తి అయిపోయిన తర్వాత బాప్‌దాదాల ఇద్దరి పాత్ర కూడా పూర్తయిపోతుంది మరలా కల్పం పునరావృత్తం అవుతుంది. అందువలనే నిరాకారి బాబా కూడా పిల్లలైన మీ పాత్రతో బంధీ అయ్యి ఉన్నారు. ఇది శుద్ధ బంధన కానీ పాత్ర యొక్క బంధన అయితే ఉంది కదా! కానీ ఇది స్నేహబంధన, సేవాబంధన ... కానీ మధురమైనబంధన. కర్మభోగంతో కూడిన బంధన కాదు.

శివపరమాత్మ మహావాక్యం :- (22-1-88) బ్రహ్మాబాబా యొక్క ప్రతి అడుగులో విశేషత ఉంది సంకల్పంలో సర్వులని విశేషంగా చేయాలని ప్రతి సమయం ఉత్సాహ - ఉల్లాసాలు ఉండేవి. తన వృత్తి ద్వారా ప్రతి ఆత్మను ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువచ్చే విశేషత సదా ప్రత్యక్షరూపంలో చూసారు.మాట ద్వారా సదా ధైర్యం ఇప్పించేవారిగా, నిరాశలో ఉన్నవారిని ఆశలోకి తీసుకువచ్చేవిధంగా, నిర్బల ఆత్మను ఎగిరేకళ యొక్క విధి ద్వారా ఎగిరింపచేసే విధంగా, సేవకు యోగ్యంగా చేసేదిగా ఉండేది. ప్రతి మాట అమూల్యంగా, మధురంగా, యుక్తీయుక్తంగా ఉండేది. అలాగే కర్మలో పిల్లలతో పాటు ప్రతి కర్మలో సహయోగి అయ్యి కర్మయోగిగా చేసారు కేవలం సాక్షి అయ్యి చూసేవారిగా ఉండే వారు కాదు కానీ స్థూలకర్మ యొక్క గొప్పతనం పిల్లలకు తెలియచేయటం కొరకు కర్మలో కూడా తోడుగా అయ్యారు. సదా కర్మ ద్వారా ఏ కర్మ నేను చేస్తానో నన్ను చూసి పిల్లలు స్వతహాగానే చేస్తారు అనే పాఠాన్ని చదివించారు. సంబంధ, సంపర్కంలో చిన్న పిల్లల సంబంధంలో తను కూడా పిల్లవాడి వలె అయ్యి వారిని సంతోషపరిచేవారు. వానప్రస్థీలను కూడా వానప్రస్థీ రూపంతో అనుభవీ అయ్యి సంబంధ, సంపర్కాల ద్వారా సదా ఉత్సాహ, ఉల్లాసాలోకి తీసుకువచ్చారు. బాలలతో బాల రూపం, యువకులతో యువకుని రూపంతో మరియు వృద్ధులతో వృద్ధునిగా అయ్యి సదా ముందుకు తీసుకువెళ్ళేవారు. సంబంధ, సంపర్కాల ద్వారా సదా ప్రతి ఒక్కరికి నా వారు అని అనుభవం చేయించారు. చిన్న పిల్లవాడు కూడా బాబా నన్ను ఎంతగా ప్రేమిస్తున్నారో అంతగా ఎవరినీ ప్రేమించరు అనేవాడు.ప్రతి ఒక్కరికి ఎంత ప్రేమ ఇచ్చారంటే ప్రతి ఒక్కరు బాబా నా వాడు అనుకునేవారు. ఇదే సంబంధ, సంపర్కం యొక్క విశేషత. చూసే విషయంలో ప్రతి ఆత్మ యొక్క విశేషతను లేదా గుణాన్ని చూసేవారు. ఆలోచించటంలో కూడా, వీరు మాలలో చివరి నెంబర్ పూస అని తెలిసినప్పటికీ అటువంటి ఆత్మల

పట్ల కూడా  సదా ముందుకు వెళ్ళాలనే శుభచింతన ఉండేది. ఈ విశేషతలన్నింటినీ పిల్లలందరు అనుభవం చేసుకున్నారు.ఈ అన్ని విషయాలలో సమానంగా అవ్వటం అంటే తండ్రిని అనుసరించటం. ఇలా అనుసరించడం ఏమైనా కష్టమా? దీనినే స్నేహం, దీనినే బదులు ఇవ్వటం అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :- (22-1-88) బ్రహ్మాబాబా  ధైర్యంతో తొలి అడుగు ఏమి వేసారు? ఆ అడుగు ద్వారానే ఆది నుండి స్వయాన్ని కోటానుకోట్ల భాగ్యవంతులుగా అనుభవం చేసుకున్నారు, ఆ అడుగు ఏమిటి?  ధైర్యం యొక్క తొలి అడుగు - అన్ని విషయాలలో సమర్పణ అవ్వటం. అన్నింటిని సమర్పణ చేసారు. ఏమౌతుందో, ఎలా అవుతుందో అని ఏమీ ఆలోచించలేదు. ఒక సెకనులో బాబా యొక్క శ్రేష్ట సలహానుసారంగా బాబా  సైగ చేసారు, బాబా సైగ చేయగానే బ్రహ్మాబాబా కర్మ చేసారు లేదా అడుగు వేసారు. దీనినే ధైర్యం యొక్క మొదటి అడుగు అంటారు. తనువుని కూడా సమర్పణ చేసారు. మనస్సుని కూడా సదా మన్మనాభవ యొక్క విధి ద్వారా సిద్ధిస్వరూపంగా చేసుకున్నారు. అందువలన మనస్సు అంటే ప్రతి సంకల్పంలో సిద్ధి అంటే సఫలతా స్వరూపంగా అయ్యారు. ధనాన్ని కూడా భవిష్యత్తు యొక్క చింత ఏదీ లేకుండా నిశ్చింతగా ధనాన్ని కూడా సమర్పణ చేసారు ఎందుకంటే ఇది ఇవ్వటం కాదు కానీ కోటానుకోట్లు పొందటం అనే నిశ్చయం ఉండేది. అలాగే సంబంధాన్ని కూడా సమర్పితం చేసారు అంటే లౌకిక సంబంధాలను అలౌకిక సంబంధంలోకి పరివర్తన చేసుకున్నారు. వదలలేదు, కళ్యాణం చేసారు, పరివర్తన చేసారు. నా బుద్ధి అనే దానిని, అభిమానం యొక్క బుద్ధిని సమర్పణ చేసారు. అందువలన తనువు, మనస్సు, బుద్ధి ద్వారా సదా నిర్మలంగా, శీతలంగా, సుఖదాయిగా అయిపోయారు. లౌకిక పరివారం నుండి మరియు ప్రపంచం యొక్క అజ్ఞాని ఆత్మల నుండి పరిస్థితులు వచ్చాయి కానీ సంకల్పంలో కానీ, స్వప్నంలో కానీ ఎప్పుడూ సంశయం యొక్క సూక్ష్మ స్వరూపం రాలేదు, సంకల్పమాత్రంగా కూడా అలజడిలోకి రాలేదు.

శివపరమాత్మ మహావాక్యం :- (22-1-88) మీ అందరి ఎదురుగా సాకారరూపంలో బ్రహ్మాబాబా ఉదాహరణగా ఉన్నారు కానీ బ్రహ్మాబాబా ఎదురుగా ఏ సాకార ఉదాహరణ లేదు. కేవలం స్థిరమైన నిశ్చయం మరియు బాబా శ్రీమతమే ఆధారం. మీకైతే చాలా సహజం, తర్వాత వచ్చేవారికి ఇంకా సహజం. ఎందుకంటే అనేకాత్మల పరివర్తన యొక్క శ్రేష్టజీవితం మీ ఎదురుగా ఉదాహరణగా ఉంటుంది. ఇది చేయాలి, ఇలా తయారవ్వాలి అని స్పష్టంగా ఉంటుంది. అందువలన  మీకు ఎందుకు?, ఏమిటి?అనే ప్రశ్నలు వచ్చే అవకాశమే లేదు, అన్నీ చూస్తున్నారు. కానీ బ్రహ్మాబాబాకి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. ఏమి చేయాలి, ఇక ముందు ఏమౌతుందో,  ఒప్పు చేస్తున్నానా లేదా తప్పు చేస్తున్నానా? అని బ్రహ్మాబాబాకి ఈ ప్రశ్నలు రావచ్చు. కానీ రాలేదు.

శివపరమాత్మ మహావాక్యం :- (22-1-88) బ్రహ్మాబాబా ఒకే బలం, ఒకే నమ్మకం వీటి ఆధారంగా నిశ్చయబుద్ధి నెంబర్‌వన్ విజయీగా అయిపోయారు. ఈ సమర్పణత కారణంగానే బుద్ధి సదా తేలికగా ఉండేది, బుద్ధిపై ఏ భారం ఉండేది కాదు. మనస్సు నిశ్చింతగా ఉండేది. ముఖంలో సదా నిశ్చింతాచక్రవర్తి యొక్క గుర్తులు స్పష్టంగా చూసారు. ఆదిలో ఒకసారి 350 మంది పిల్లలకి రొట్టెలు చేయడానికి పిండి లేదు మరియు సమయానికి పిల్లలకు భోజనం పెట్టాలి. ఆలోచించండి, అటువంటి సమయంలో ఎవరైనా నిశ్చింతగా ఉండగలరా? ఒంటి గంటకు గంట మ్రోగించాలి, 11 గంటల వరకు పిండి లేదు, అలాంటి సమయంలో ఎవరు నిశ్చింతగా ఉండగలరు? అటువంటి పరిస్థితిలో కూడా బ్రహ్మాబాబా హర్షితంగా, అచంచలంగా ఉన్నారు. ఇది శివబాబా బాధ్యత, నాది కాదు, నేను కూడా బాబా బిడ్డను, బాబా వాడిని, నేను నిమిత్తుడను ఇలా నిశ్చయంగా మరియు నిశ్చింతగా ఎవరు ఉండగలరు? మనస్సు, బుద్ధితో సమర్పితం అయిన ఆత్మ ఉండగలదు. ఏమౌతుందో తెలియదు, అందరు ఆకలితో ఉండిపోరు కదా, అది అవ్వదు కదా, అలా అవ్వదు కదా ఇలా వ్యర్ధసంకల్పాలు లేదా సంశయసంకల్పాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికి శివబాబా రక్షకుడు, కళ్యాణకారి అని సమర్ధ సంకల్పాలే నడిచాయి. ఇదే సమర్పణ యొక్క విశేషత. ఎలా అయితే బ్రహ్మాబాబా సమర్పణ యొక్క ధైర్యం యొక్క తొలి అడుగు వేసారో అలాగే తండ్రిని అనుసరించండి. నిశ్చయానికి విజయం తప్పక లభిస్తుంది. అప్పుడు సమయానికి పిండి వచ్చేసింది, గంట కూడా మ్రోగించారు మరియు పాస్ అయిపోయారు. దీనినే ప్రశ్నార్ధకం అంటే వంకర మార్గానికి వెళ్ళకుండా కళ్యాణం యొక్క బిందువు పెట్టడం అంటారు. బిందువు పెట్టాలి. ఈ విధి ద్వారానే పరిస్థితి సహజం అవుతుంది మరియు సిద్ధి కూడా ప్రాప్తిస్తుంది. బ్రహ్మాబాబా యొక్క అద్భుతం ఇదే.

శివపరమాత్మ మహావాక్యం :- (30-1-88) శివబాబా యొక్క మొదటిరచనలో మొదటి నెంబర్ బ్రహ్మ అందువలన బ్రహ్మని ఆదిదేవ్ అంటారు. ఈ పేరు ద్వారానే ఆబూపర్వతంలో స్మృతిచిహ్నం కూడా ఉంది క్రొత్త సృష్టి యొక్క ఆది యొక్క మొదటి నెంబర్ – బ్రహ్మ. మొదటి దేవాత్మ శ్రీకృష్ణునిరూపంలో కూడా బ్రహ్మనే చూపిస్తారు. అందువలనే ఆదిదేవ్ అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :- (30-1-88) బ్రహ్మాబాబా యొక్క రెండవ అడుగు – సహనశీలత. సమర్పణ అయ్యారు కనుక బాబా ద్వారా శ్రేష్ట వారసత్వం అయితే లభించింది కానీ ప్రపంచం వారి ద్వారా ఏమి లభించింది? అందరికంటే ఎక్కువగా నిందల వర్షం ఎవరిపై పడింది? ఆత్మలైన మీకు కూడా నిందలు వచ్చాయి లేదా హత్యాచారం జరిగింది కానీ ఎక్కువ క్రోధం లేదా నిందలు బ్రహ్మాబాబాపైనే

వేసారు. లౌకిక జీవితంలో ఎప్పుడు కూడా ఒక అశుద్ధ మాట కూడా వినలేదు కానీ బ్రహ్మగా అయిన తర్వాత అశుద్ధమాటలు(తిట్లు) వినటంలో కూడా నెంబర్‌వన్‌గా అయ్యారు. అందరికంటే ఎక్కువగా సర్వులతో స్నేహి జీవితాన్ని గడిపారు కానీ లౌకిక జీవితంలో ఎంతగా సర్వులకు స్నేహిగా ఉన్నారో అంతగా ఈ అలౌకిక జీవితంలో సర్వులకు శత్రువు అయ్యారు. పిల్లలపై హత్యాచారం జరిగింది అంటే పరోక్షంగా బాబాపై కూడా హత్యాచారం జరిగినట్లే కదా! కానీ సహనశీలతా గుణం ద్వారా లేదా సహనశక్తి యొక్క ధారణ ద్వారా సదా నవ్వుతూ ఉండేవారు, ఎప్పుడూ వాడిపోలేదు.ఎవరైనా ప్రశంసిస్తే నవ్వుతూ ఉండటాన్ని సహనశీలత అని అనరు కానీ శత్రువుగా అయ్యి, క్రోధితులుగా అయ్యి తిట్ల వర్షం కురిపించినా కానీ ఆ సమయంలో కూడా సదా నవ్వుతూనే ఉండాలి. సంకల్పమాత్రంగా కూడా వాడిపోయే గుర్తులు ముఖంలో ఉండకూడదు. దీనినే సహనశీలత అని అంటారు. శత్రువు అయిన ఆత్మను కూడా దయాభావనతో చూడటం, మాట్లాడటం, సంపర్కంలోకి రావడాన్నే సహనశీలత అని అంటారు. స్థాపనాకార్యంలో, సేవాకార్యంలో అప్పుడప్పుడు చిన్న, అప్పుడప్పుడు పెద్ద తుఫానులు వచ్చాయి. పెద్ద పర్వతాన్ని కూడా చేతితో ఒక చిన్న బంతి వలె తీసుకువచ్చాడు అని స్మృతిచిహ్న శాస్త్రాలలో మహావీర్ హనుమంతుని గురించి చూపిస్తారు కదా! అలాగే ఎంత పెద్ద పర్వతంలాంటి సమస్య అయినా, తుఫాను అయినా, విఘ్నం అయినా కానీ పర్వతం అంటే పెద్ద విషయాన్ని చిన్న ఆటబొమ్మగా చేసుకుని ఆట వలె దాటేశారు మరియు పెద్ద విషయాన్ని సదా తేలికగా చేసుకుని స్వయం కూడా తేలికగా ఉన్నారు మరియు ఇతరులను కూడా తేలికగా చేసారు. దీనినే సహనశీలత అంటారు.బ్రహ్మాబాబా సమానంగా సహనశీల శ్రేష్టాత్మ సదా జ్ఞానం, యోగం యొక్క సారంలో స్థితులై విస్తారాన్ని, సమస్యలను, విఘ్నాలను కూడా సారంలోకి తీసుకువస్తుంది.

శివపరమాత్మ మహావాక్యం :- **(30-1-88)** బ్రహ్మాబాబా **14** సంవత్సరాలు తపస్సు చేయించిన సమయంలో పిల్లలతో కలిసి స్థూలమైన పనులలో కర్మయోగి అయ్యి పిల్లలకు కూడా శిక్షణ ఇచ్చేవారు ఆ సమయంలో సుకుమారంగా పాలించబడిన పిల్లలు కూడా బ్రహ్మాబాబాతో కలిసి పేడ పిడకలు కూడా చేసారు, మెకానిక్‌గా కూడా అయ్యారు, చెప్పులు కూడా కుట్టించేవారు, తోటమాలిగా కూడా చేసారు అయినా కానీ బాబా స్మృతిలో ఆనందంగా చేసేవారు.శ్రమతో కాదు.ఆ సమయంలో ఏ పిల్లలైతే ఈ స్థితిని చూసి అయోమయం అయ్యారో వారు యజ్ఞం నుండి బయటికి వెళ్ళిపోయారు ఆనందంలో ఉన్న పిల్లలు ఆనంద జీవితాన్ని అనుభవం చేసుకున్నారు.ఇలా **14** సంవత్సరాల తపస్యా సమయంలో పిల్లలు స్థూలశ్రమ యొక్క పేపర్ కూడా దాటారు. ఇప్పుడైతే సేవాకేంద్రంలో ఒకవేళ

కొద్దిగా స్థూలపని చేయాల్సి వస్తే దీని కోసమే సన్యాసం చేసానా, మేము ఈ పని కోసమే ఉన్నామా? అని అనుకుంటున్నారు. మజాతో జీవించడాన్నే బ్రాహ్మణజీవితం అంటారు. స్థూల సాధారణ పని అయినా, వేల మంది సభలో వేదికపై ఉపన్యాసం చెప్పవలసి వచ్చినా రెండు మజాతో చేయాలి. దీనినే మజా జీవితాన్ని జీవించటం అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :- **(30-1-88)** బ్రహ్మాబాబాకి మూడు రకాలుగా సహనశీలత విషయంలో పేపర్ వచ్చింది. మొదటి పరీక్ష - ప్రజల ద్వారా తిట్లు మరియు హత్యాచారం. రెండవ పరీక్ష - యజ్ఞ స్థాపనలో రకరకాలుగా వచ్చిన విఘ్నాలు. మూడవ పరీక్ష - కొంతమంది బ్రాహ్మణ పిల్లలు కూడా ట్రైటర్‌గా (అక్కడ మాటలు ఇక్కడ, ఇక్కడి మాటలు అక్కడ చెప్పేవారు) అవ్వటం, మరియు చిన్న చిన్న విషయాలలో అసంతుష్టతను ఎదుర్కోవలసి రావటం. కానీ వీటిలో కూడా సదా అసంతుష్టతను సంతుష్టం చేసే భావన ద్వారా వారిని పరవశులుగా భావించి సదా కళ్యాణకారి భావన ద్వారా, సహనశీలత యొక్క శాంతిశక్తి ద్వారా ప్రతి ఒక్కరిని ముందుకు తీసుకువెళ్ళారు. ఎదుర్కొనేవారిని కూడా మధురత మరియు శుభబావన, శుభకామన ద్వారా సహనశీలత యొక్క పాఠాన్ని చదివించారు. దాని ద్వారా ఈరోజు ఎదుర్కునేవారు, రేపు క్షమించమని అడిగేవారు. వారి నోటి నుండి కూడా బాబా అంటే బాబాయే అనే మాట వచ్చేది. దీనినే సహనశీలత ద్వారా ఫెయిల్ అయిన వారిని కూడా పాస్ చేసి విఘ్నాలను దాటడం అని అంటారు.ఈ విషయంలో బ్రహ్మాబాబాను అనుసరించండి.

శివపరమాత్మ మహావాక్యం :- **(1-12-89)** బ్రహ్మాబాబా ప్రతి ఆత్మకి సన్మానం (గౌరవం) ఇచ్చేవారు అందుకే అవినాశి సన్మానికి అధికారిగా అయ్యారు. సాకార స్వరూపంలో బ్రహ్మాబాబాని చూశారు కదా - సదా స్వయాన్ని విశ్వసేవాధారిగా, పిల్లల సేవాధారిగా పిలవబడేవారు మరియు పిల్లలను యజమానిగా చేసేవారు.యజమానులకు సలాం చేసేవారు. చిన్న పిల్లలకు కూడా సదా గౌరవంతో స్నేహాన్ని ఇచ్చేవారు, వీరు కాబోయే విశ్వకళ్యాణకారులు అనే భావనతో చూసేవారు. కుమారీ, కుమారులను అంటే యువస్థితిలో ఉండేవారిని విశ్వంలో గొప్ప గొప్ప ప్రసిద్ధ ఆత్మలకి కూడా శపథం చేసేవారు వీరు, ఆసంభవాన్ని సంభవం చేసేవారు, మహాత్మల శిరస్సుని వంచేలా చేసేవారు, పవిత్రాత్మలు అనే సన్మానభావనతో చూసేవారు. తన కంటే కూడా అద్భుతం చేసే మహానాత్మలుగా భావించి గౌరవించేవారు. అదేవిధంగా వృద్ధులను కూడా సదా అనుభవీ ఆత్మలుగా, తనలాంటివారిగా చూసేవారు, బంధనాలలో ఉన్నవారిని నిరంతరం బాబా స్మృతిలో ఉండే నెంబర్‌వన్ ఆత్మలు అనే సన్మానంతో చూసేవారు. అందువలనే నెంబర్‌వన్ అవినాశి సన్మానానికి అధికారి అయ్యారు. రాజ్య సన్మానంలో కూడా నెంబర్‌వన్

విశ్వమహారాజు మరియు పూజ్యరూపంలో కూడా బాబా పూజ తర్వాత మొదట లక్ష్మీ,నారాయణుల పూజే జరుగుతుంది. అంటే రాజ్య సన్మానం, మరియు పూజ్యసన్మానం రెండింటిలో నెంబర్‌వన్ అయిపోయారు. ఎందుకంటే సర్వులకి స్వమానాన్ని, సన్మానాన్ని ఇచ్చారు. వారు సన్మానం ఇస్తే నేను ఇస్తాను అని అనుకునేవారు కాదు. ఈవిధంగా బ్రహ్మాబాబా ఆదిలో సర్వాత్మలను శ్రేష్ఠదృష్టితో చూసేవారు ఆ శ్రేష్ఠ సృష్టిలో నేను ఉంటాను అని మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :- **(9-12-89)** బ్రహ్మాబాబా సదా స్వయాన్ని సారధిగా భావించి మరియు బాబా యొక్క తోడుతో ముందుకు వెళ్ళారు అందువలనే సర్వబ్రాహ్మణ ఆత్మలలో నెంబర్‌వన్‌గా శ్రేష్ఠ లక్ష్యాన్ని చేరుకున్నారు. మీరు కూడా ఈ విధి ద్వారా సిద్ధి పొందండి.

శివపరమాత్మ మహావాక్యం :- **(29-12-89)** బ్రహ్మాబాబా సాకార జీవితంలో కర్మాతీతంగా అయ్యే ముందు అతీతం మరియు అతిప్రియ స్థితి యొక్క అనుభవాన్ని ప్రత్యక్షంగా చేయించారు. పిల్లలందరు తమ అనుభవాలు వినిపిస్తుంటే అవి వింటూ కూడా అతీతంగా, కార్యం చేస్తూ కూడా అతీతంగా, మాట్లాడుతూ కూడా అతీతంగా ఉండేవారు. సేవని లేదా ఏ కర్మని వదలలేదు కానీ అతీతం అయ్యి చివరి రోజు కూడా పిల్లల సేవను పూర్తి చేశారు. అతీతస్థితి అనేది ప్రతి కర్మలో సఫలతను సహజంగా అనుభవం చేయిస్తుంది. చేసి చూడండి. ఎవరికైనా అర్థం చేయించడానికి ఒక గంట శ్రమ పడండి మరియు **15** ని॥లు వింటూ, మాట్లాడుతూ కూడా అతీత స్థితిలో స్థితులై ఇతరాత్మకు కూడా అతీత స్థితి యొక్క తరంగాలను ఇచ్చి చూడండి. ఆ **15** ని॥లలో వచ్చిన సఫలత ఒక గంట చెప్పిన దానికి రాదు. ఈ అభ్యాసాన్ని బ్రహ్మాబాబా చేసి చూపించారు కనుక ఇప్పుడు పాస్ విత్ ఆనర్ అవ్వాలంటే కర్మాతీత స్థితికి సమీపంగా చేరాలంటే బ్రహ్మాబాబా సమానంగా అతీతంగా అశరీరిగా అయ్యే అభ్యాసంపై విశేషంగా ధ్యాస పెట్టాలి.

శివపరమాత్మ మహావాక్యం :- **(22-1-90)** బ్రహ్మాబాబా యొక్క విశేష **5** అడుగులు మొదటి అడుగు :- సర్వస్వత్యాగి. కేవలం తనువు, లౌకిక సంబంధాలనే కాకుండా మనస్సు, బుద్ధిని కూడా బాబాకి సమర్పణ చేసారు. ఇదే అన్నిటికంటే ఉన్నతమైన త్యాగం. మనస్సు, బుద్ధిలో ప్రతి సమయం బాబా మరియు బాబా యొక్క శ్రీమతం స్మృతిలో ఉండేవి. సదా స్వయాన్ని నిమిత్తంగా భావించి ప్రతి కర్మలో అతీతంగా మరియు అతి ప్రియంగా ఉండేవారు. దేహసంబంధాలలో కూడా నావారు అనేది త్యాగం చేసారు. మనస్సు, బుద్ధితో బాబాకి సమర్పణ అయితే దేహ సంబంధాలను స్వతహాగానే త్యాగం చేయగలరు.

రెండవ అడుగు :- సదా ఆజ్ఞాకారి, ప్రతి సమయం, ప్రతి ఒక్క విషయంలో, స్వపురుషార్ధంలో మరియు యజ్ఞపాలనలో కూడా స్వయం కేవలం నిమిత్తంగా ఉండేవారు. ఎందుకంటే బ్రహ్మ ఒక్కరే విశేషాత్మ, డ్రామాలో ఈయన పాత్ర విచిత్రంగా నిర్ణయించబడి ఉంది. ఒకే ఆత్మ తల్లి, తండ్రి కూడా అయ్యి యజ్ఞపాలనకి నిమిత్తమై కూడా సదా శివబాబా యొక్క ఆజ్ఞాకారిగా ఉండేవారు. స్థాపన అనే విశాల కార్యం చేస్తూ కూడా శివబాబా యొక్క ఏ ఆజ్ఞను ఉల్లంఘన చేయలేదు ప్రతి సమయంలో "అలాగే" అనే పాఠాన్ని ప్రత్యక్ష స్వరూపంగా చూపించారు.

మూడవ అడుగు :- ప్రతి సంకల్పంలో నిశ్చయబుద్ధి. ఏ విధంగా అయితే పతివ్రత కలలో కూడా తన పతినితప్ప ఇంకెవ్వరిని స్మృతి చేయదో అదేవిధంగా సదా నాకు ఒక శివబాబా తప్ప ఇంకెవ్వరు లేరు. అనే నిశ్చయాన్ని ప్రత్యక్షంగా చూపించారు. నవయుగ స్థాపన యొక్క విశాల కార్యం యొక్క బాధ్యతలో ఉంటూ కూడా నిమిత్తంగా ఒకే బలం, ఒకే నమ్మకంతో ప్రత్యక్ష కర్మలో ప్రతి పరిస్థితిని సహజంగా దాటారు మరియు దాటించారు.

నాల్గవ అడుగు:- విశ్వ సేవాధారి. ఒక వైపు అతి నిర్మాణంగా ఉంటూ విశ్వసేవాధారిగా ఉంటూ రెండవవైపు బాబా యొక్క క్రొత్త జ్ఞానాన్ని ధైర్యంగా (అథార్టీ) అధికారంతో చెప్పేవారు. ఎంత నిర్మాణంగా ఉండేవారో అంత నిశ్చింత చక్రవర్తిగా ఉండేవారు. సత్యత యొక్క నిర్భయత ఉండేది. ఇదే బ్రహ్మాబాబా యొక్క విశేషత. ఎంత సంబంధీకులైనా, రాజనేతలైనా,ధర్మ నేతలైనా క్రొత్త జ్ఞానం కారణంగా బాబాని వ్యతిరేఖం చేసిన కానీ తన సత్యత యొక్క నిర్భయ స్థితి నుండి క్రిందికి వచ్చేవారు కాదు. దీనినే నిర్మాణం మరియు అధికారం యొక్క సమానత అంటారు. దీని ఫలితంగా బ్రహ్మాబాబాని కూడా నిందించేవారు కూడా మనసుతో తలవంచేవారు. కనుక సేవలో సఫలతకి విశేష ఆధారం - నిర్మాణభావన, నిమిత్తభావన మరియు బేహద్‌భావన. ఈ విధి ద్వారానే సిద్ధి స్వరూపులుగా అయ్యారు.

ఐదవ అడుగు :- కర్మబంధన ముక్తిగా అయ్యారు. అంటే శరీరం యొక్క బంధన నుండి కూడా ముక్తిగా ఫరిస్తాగా అయ్యారు సెకనులో నష్టోమోహా స్మృతి స్వరూపంగా అయ్యారు.

శివపరమాత్మ మహావాక్యం :- **(22-1-90)** బ్రహ్మాబాబా ఎప్పుడు హద్దు భావనలో ఉండే వారు కాదు. బేహద్ భావన ఉండేది. ఎప్పుడు కూడా నేను మధువనంలో ఉంటాను. పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఇవి పిల్లలవి అని అనుకోలేదు. ఏ ప్రాంతం సేవ చేసినా గాని మనసులో బేహద్ భావన ఉండేది. ఎందుకంటే హద్దు యొక్క ప్రభావం, స్థానం యొక్క ప్రభావం మనస్సు పై పడకూడదు. ఒకవేళ మనస్సుపై హద్దు యొక్క ప్రభావం పడితే హద్దు మనస్సులో బేహద్ బాబా ఉండరు. బ్రహ్మాబాబా అంటే అందరికీ ప్రేమ ఉంది. కానీ ప్రేమకు గుర్తు బాబాని అనుసరించటం.

శివపరమాత్మ మహావాక్యం :-(25-3-90) బ్రహ్మాబాబా అంతిమంలో పిల్లల కోసం శక్తులను అర్పణ చేసారు ఆ శక్తితోనే ఈ కార్యం జరుగుతుంది.ఆదిలో ధనాన్ని అర్పణ చేయటం ద్వారా యజ్ఞస్థాపన జరిగింది. అంతిమంలో శక్తులు అర్పణ చేసిన కారణంగా సేవ వృద్ధి పొందింది. ఆదిలో ఒక బ్రహ్మాబాబాయే అర్పణ అయ్యారు. ఎంతోమంది ఆత్మలు బాబా ద్వారా తయారయ్యారు. ఇప్పటికీ వస్తున్నారు. అదేవిధంగా నిమిత్త సేవాధారులు కూడా ఆత్మల కోసం శక్తులను అర్పణ చేస్తే చాలా సేవ జరుగుతుంది. మీ పురుషార్థంలోనే శక్తిని వ్యర్థం చేసుకోకండి, స్వ ఉన్నతి చేసుకోండి కానీ సమయాన్ని వ్యర్థం చేయకండి బ్రహ్మాబాబా అయితే అర్పణ చేసేసారు కానీ ఇప్పుడు మీరు దానిని అనుసరించాలి.

శివపరమాత్మ మహావాక్యం :- (13-12-90) ఇప్పుడు సమయప్రమాణంగా బ్రహ్మాబాబా ఫరిస్తా (సూక్ష్మదేవత) రూపంలో సాకారస్వరూపం కంటే అనేకరెట్లు తీవ్రగతి ద్వారా సేవ చేస్తూ తన సమానంగా చేస్తున్నారు. కేవలం ఒకటి, రెండు సంవత్సరాలు కాదు. అనేక సంవత్సరాలు అవ్యక్త కలయిక, అవ్యక్త రూపంలో సేవ యొక్క అనుభవం చేయించారు. బ్రహ్మాబాబా పిల్లలను తన సమానంగా చేయడానికి వ్యక్త రూపంలో పాత్రను అభినయించారు.ఇప్పుడు పిల్లలు బాబా సమానంగా వ్యక్తం నుండి అవ్యక్తం అవ్వాలి. ఎందుకంటే ఇప్పుడు బ్రహ్మాబాబా అవ్యక్తపాత్రను అభినయిస్తున్నారు. వర్తమాన సమయాన్ని అనుసరించి అవ్యక్త కలయిక, అవ్యక్తరూపం ద్వారా సేవ చాలా అవసరం. అందువలనే బాప్‌దాదా ఇప్పుడు సమయానుసారంగా అవ్యక్త కలయికను అనుభవం చేయిస్తున్నారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-92) ప్రపంచంలో వారైతే ఎవరైనా శరీరం వదిలిపెడితే వారు అది చేసేవారు, ఇది చేసేవారు అని దు:ఖిస్తారు కానీ బ్రాహ్మణాత్మలైన మీ యొక్క విశేషత ఏమిటంటే బ్రహ్మాబాబా శరీరం వదిలినా కానీ ఇప్పుడు కూడా బాబా మా వెంట ఉన్నారు అని తోడు యొక్క అనుభవం చేసుకుంటున్నారు. బ్రహ్మాబాబా చనిపోయారు అని మీరు అనరు ఎందుకంటే పిల్లల వెంట ఉంటానని బాబా ప్రతిజ్ఞ చేసారు. ఇప్పుడు కేవలం బాబా యొక్క రూపం మరియు విధి పరివర్తన అయ్యింది. మీ అందరి లక్ష్యం ఫరిస్తా నుండి దేవతగా అవ్వటం దీనికి బ్రహ్మాబాబా ఉదాహరణ అయ్యి చూపించారు. ఇప్పటికీ బ్రహ్మా ద్వారా పిల్లలందరి పాలన జరుగుతుంది. అందువలనే బ్రహ్మాకుమారీ మరియు బ్రహ్మాకుమారులు అని అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(16-3-92) మీరు ఇప్పుడు డైరెక్ట్ శివబాబా నుండి వారసత్వం తీసుకుంటున్నారు. శివబాబాతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకుంటున్నారు.నిమిత్తంగా సాకార బ్రహ్మాబాబా

ఉన్నా కానీ బ్రహ్మతో యోగం జోడించటంలేదు. శివబాబాతో జోడిస్తున్నారు. బ్రహ్మాబాబా కూడా చెప్తున్నారు - శివబాబాను స్మృతి చేయండి అని. నన్ను స్మృతి చేయండి అని చెప్పటంలేదు. తండ్రి ద్వారా తప్ప ఇక ఏ సంబంధం ద్వారా పూర్తి వారసత్వం లభించదు. కనుక మీరు డైరెక్ట్ శివబాబాతో సంబంధాన్ని జోడించి పూర్తి వారసత్వాన్ని పొందండి.

శివపరమాత్మ మహావాక్యం :-(2-12-93) ఈరోజుల్లో బ్రాహ్మణాత్మలు కూడా వినడానికి బదులు ప్రత్యక్షఋజువు చూడాలనుకుంటున్నారు. శక్తులను ధారణ చేయండి, గుణాలను ధారణ చేయండి అని ఎవరికైనా శిక్షణ ఇస్తుంటే ఇటువంటి ధారణామూర్తులు ఎవరు అయ్యారు అని ఆలోచిస్తున్నారు లేదా అంటున్నారు. ఏదైనా విషయం వచ్చినప్పుడు ఎవరు ఇలా తయారవ్వలేదు. అందరూ ఇలాగే నడుస్తున్నారు అంటున్నారు కానీ ఈ మాట సోమరితనం యొక్క మాట. యదార్ధమైనది కాదు. మరి యదార్ధం ఏమిటి? బ్రహ్మాబాబాని అనుసరించటమే యదార్ధమైన విషయం. ఎలాగైతే బ్రహ్మాబాబా స్వయాన్ని సదా నిమిత్తంగా, ఉదాహరణగా తయారుచేసుకున్నారో అలాగే మీరు కూడా బ్రహ్మాబాబాను అనుసరించాలి. చిన్నవారినైనా, పెద్దవారినైనా, సమానమైన వారినైనా ఇతరులను చూసి వీరు ఇలా తయారైతే నేను ఇలా తయారవుతాను అని అనుకుంటే నెంబర్‌వారీగా అవుతారు. బ్రహ్మాబాబాను అనుసరిస్తే నెంబర్‌వన్‌గా అవుతారు.

శివపరమాత్మ మహావాక్యం :-(3-11-92) ఆత్మికరీవి కలిగిన ఆత్మ ఉన్నతం. వీరు చిన్న,చిన్న విషయాలలో తమ బుద్ధిని, సమయాన్ని ఉపయో గించరు, చూస్తూ కూడా చూడరు మరియు వింటూ కూడా వినరు. వారి మాట సదా యుక్తీయుక్తంగా ఉంటుంది అంటే వ్యర్థభావనకు అతీతంగా, అవ్యక్త భావనతో ఉంటుంది. దీనినే రాయల్టీ అని అంటారు. ఈ సమయంలో ఈ రాయల్టీ ద్వారానే భవిష్యత్తులో ఉన్నత కుటుంబీకులుగా అవుతారు అలాగే సంకల్ప ఉన్నతంగా అంటే ప్రతి ఆత్మతో శుభభావన, శుభకామన యొక్క వృత్తి కలిగి వ్యవహరించాలి. ఉన్నతమైన దృష్టి అంటే సదా ఫరిస్తాస్థితిలో ఇతరుల యొక్క ఫరిస్తా రూపాన్ని చూడాలి. కృతి అంటే కర్మ ద్వారా సదా సుఖాన్ని ఇవ్వాలి మరియు తీసుకోవాలి. ఈవిధంగా ఉన్నతంగా అయ్యారా లేక అవ్వాలా? బ్రహ్మాబాబా యొక్క మాట మరియు నడవడిక యొక్క రాయల్టీ చూసారు కదా! ఈవిధంగా బ్రహ్మాబాబాను అనుసరించండి. సాకారంగా అనుసరించటం సహజం కదా! బ్రహ్మాబాబాను ఫాలో చేస్తే శివబాబాను ఫాలో చేసినట్లు. ఒకరిని అయితే ఫాలో చేయగలరు కదా! బాబా సమానంగా అయ్యేటందుకు పాయింట్స్ రోజు వింటున్నారు. వినటం అంటే అనుసరించటం.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-92) బ్రహ్మాబాబాకి దేనిపై స్నేహం ఉండేది? అన్నింటికంటే మురళిపై ప్రేమ ఉండేది అందువలనే మురళీధరులు అయ్యారు. భవిష్యత్తులో కూడా మురళీధరుడు అయ్యారు. మురళీపై ప్రేమకు గుర్తుగానే శ్రీకృష్ణునికి మురళీని గుర్తుగా చూపిస్తారు. బాబాపై ప్రేమ అంటే బాబాకి దేనిపై ప్రేమ ఉందో దానిపై మనం కూడా ప్రేమ ఉంచుకోవాలి. నాకు బ్రహ్మాబాబాపై చాలా ప్రేమ ఉంది అని కేవలం చెప్పటం కాదు. దానికి గుర్తు ఏమిటి? అది ప్రత్యక్షంగా కనిపించాలి దీనినే బాప్‌సమానస్థితి అని అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-92) ప్రతి సంకల్పం, మాట, కర్మకి ముందు ఇది బ్రహ్మాబాబా సమానంగా ఉందా? అనేది పరిశీలన చేసుకోండి. బ్రహ్మాబాబా యొక్క విశేష విశేషత - ఏది ఆలోచించేవారో అది చేసేవారు. ఏది చెప్పేవారో అది చేసేవారు. క్రొత్తజ్ఞానం కారణంగా ఎంత వ్యతిరేకత వచ్చినా కానీ తన స్వమానం యొక్క స్మృతి ద్వారా, బాబాని తోడు పెట్టుకుని ఆ శక్తి మరియు దృఢత, నిశ్చయం అనే శస్త్రాల ద్వారా సదా అచంచలంగా, స్థిరంగా ఉండేవారు. ఎక్కడ స్వస్థితి ఉంటుందో అక్కడ వ్యతిరేకత ఏం చేస్తుంది? స్వస్థితిని ఇంకా ధృడంగా చేస్తుంది తప్ప కదిలించలేదు. ప్రత్యక్షంగా విజయం పొందినదానికి ఋజువుగా మీరు ఉన్నారు మరియు వెనువెంట నలువైపుల జరిగిన సేవ ఋజువుగా ఉంది. వీరు మోసం చేసేవారు అని ఆదిలో అనేవారు వారే తిరిగి వీరు అద్భుతం చేసి చూపించారు అని అన్నారు. ఇది ఎలా జరిగింది? స్వస్థితి ద్వారా పరిస్థితిని పోగొట్టారు.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-92) బ్రహ్మాబాబా నిశ్చయం ఆధారంగా, ఆత్మికనషా ఆధారంగా భవిష్యత్తు నిశ్చితం అయిపోయింది అని తెలుసుకుని సెకనులో అన్నింటినీ సఫలం చేసుకున్నారు. స్వయం గురించి ఏమీ ఉంచుకోలేదు. దానికి ప్రత్యక్షసాక్ష్యం చూసారు కదా - అంతిమరోజు వరకు కూడా తనువు ద్వారా ఉత్తర-ప్రత్యుత్తరాల సేవ చేసారు.నోటి ద్వారా మహావాక్యాలు చెప్పారు. అంతిమరోజు కూడా సమయాన్ని, సంకల్పాన్ని, శరీరాన్ని సఫలం చేసుకున్నారు అలాగే బ్రహ్మాబాబాపై ఉన్న స్నేహానికి గుర్తు - మీరు కూడా సఫలం చేసుకోవటం. సఫలం చేసుకోవటం అంటే శ్రేష్ఠత వైపు ఉపయోగించటం. సఫలం చేసుకోవాలి అనే లక్ష్యం పెట్టుకుంటే వ్యర్థం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది.

శివపరమాత్మ మహావాక్యం :- (9-1-93) బ్రహ్మాబాబాని చూడండి బాబా మరియు నేను అని సదా కంబైండ్ రూపాన్ని అనుభవం చేసుకునేవారు, కంబైండ్ రూపాన్ని ఎవరూ వేరు చేయలేరు అదేవిధంగా సుపుత్రులు కూడా సదా కంబైండ్‌రూపాన్ని అనుభవం చేసుకుంటారు. వారిని వేరు చేయడానికి ఎవరికీ శక్తి ఉండదు.

శివపరమాత్మ మహావాక్యం :-(9-1-93) 1.సర్వుల పట్ల కళ్యాణం యొక్క భావన 2.ఎవరు ఎలా ఉన్నా కానీ సదా స్నేహం మరియు సహయోగాన్నిచ్చే భావన 3.సదా ధైర్యాన్ని, ఉల్లాసాన్ని పెంచే భావన 4.ఎవరు ఎలా ఉన్నా కానీ సదా నావారు అనే భావన 5.వీటన్నిటికి పునాది అయిన ఆత్మికస్వరూప భావన ఇలా మీ భావనను తయారుచేసుకుంటే సహజంగా అవ్యక్త ఫరిస్తాగా మరియు బాబా సమానంగా అవుతారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-93) ఆదిలో బ్రహ్మాబాబా స్వయాన్ని, సర్వసంబంధాలను మరియు సంపత్తిని సేవార్ధం శక్తుల ముందు అర్పణ చేసారో అలాగే ఈ స్మృతిదినోత్సవం రోజున బ్రహ్మాబాబా సాకారరూపం ద్వారా విశ్వసేవకు నిమిత్తం అయిన శక్తిసేనకు సాకారరూపం యొక్క పాత్రను అభినయించే అన్ని ఆత్మికశక్తులను అర్పణ చేసారు. స్వయం అవ్యక్తగుప్తరూపధారి అయ్యారు. వ్యక్తంలో విశ్వకళ్యాణార్ధం పిల్లలను నిమిత్తం చేసారు అందువలనే ఈరోజుని స్మృతిదివసం లేదా సమర్ధదివసం అని అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(17-11-94) మొదటి నెంబర్ అయితే బ్రహ్మాబాబాకి నిర్ణయం అయిపోయింది కానీ పిల్లలు మొదటి డివిజన్‌లోకి ఎంతమంది కావాలంటే అంతమంది రావచ్చు.

శివపరమాత్మ మహావాక్యం :-(23-12-96) బ్రహ్మాబాబా సదా చేసి చేయించేవాడు శివబాబా అనే ఈ స్మృతి యొక్క సమర్ధత ద్వారా నెంబర్‌వన్‌గా,ఫరిస్తాగా అయ్యారు కనుక ఈ విషయంలో బాబాని ఫాలో చేయండి, మాయని ఫాలో చేయకండి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-95) బ్రహ్మాబాబా కూడా పిల్లల యొక్క గుణగానం చేస్తున్నారు. సాకారరూపంలో కంటే ఇప్పుడు అవ్యక్తరూపంలో ఇంకా సమీపంగా మరియు తోడు యొక్క విశేష అనుభవం చేయిస్తున్నారు.బాబా మాతో లేరు అనిపిస్తుందా? ఇప్పుడు కూడా సేవాధారిగా, సహయోగిగా ఉన్నారు. ఇక ముందు కూడా వెంట ఉంటారు మరియు వెంట నడుస్తారు, వెనువెంటే రాజ్యం చేస్తారు.

శివపరమాత్మ మహావాక్యం :-(26-1-95) బ్రహ్మాబాబా మొదటి నెంబర్ ఏవిధంగా అయ్యారు? మొదటి రెండు అడుగులు వినిపించాను కదా! మూడవ అడుగు - తండ్రి, టీచర్ మరియు సద్గురువు అయిన శివబాబా యొక్క ఆజ్ఞాకారిగా అయ్యారు.శివబాబా యొక్క ప్రతి ఆజ్ఞను పాటించేవారు.బాబా యొక్క ఆజ్ఞ - సర్వఖజానాల యొక్క వారసత్వంతో సంపన్నంగా అవ్వండి మరియు ఇతరులను కూడా తయారుచేయండి. సర్వఖజానాలు అంటే జ్ఞానం, గుణాలు, శక్తులు, శ్రేష్టసమయం, సంకల్పాల ఖజానాను మొదటి రోజు నుండి చివరిరోజు వరకు కార్యంలో ఉపయోగించాలి.బ్రహ్మాబాబా సర్వఖజానాలను సేవలో ఉపయోగించారు అందువలనే నెంబర్‌వన్ ఆజ్ఞాకారి పిల్లవాడు అయ్యారు. బ్రహ్మాబాబా సదా శివబాబా దగ్గర హాజరుగా ఉండేవారు మరియు పర్యవేక్షకులుగా ఉండేవారు. ఎప్పుడు బ్రహ్మాబాబా మరియు శివబాబా వేరుగా లేరు సేవలో సదా బాబా చెప్పిందే చేసేవారు. కర్మలో సదా అలాగే అని అనేవారు.ఇలా బాబాపై ప్రేమకు గుర్తు - స్థితిలో, సేవలో, కర్మలో అంటే సంబంధ,సంపర్కాలలో బాబానే అనుసరించాలి. బుద్ధిలో, వాణీలో బ్రహ్మాబాబా యొక్క విశేషతలు 100 ఉంటాయి కానీ అనుసరించేటప్పుడు 50 విషయాలే అనుసరిస్తున్నారు. ఇలాంటి వారిని ఫాలోఫాదర్ అని అనరు.నాల్గవ అడుగు - నమ్మకధారి. నమ్మకధారి అంటే మనస్సులో, బుద్ధిలో, సంకల్పంలో ఎప్పుడు కూడా బాబాతో అవిధేయతగా ఉండకూడదు. నమ్మకధారి అంటే ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనే స్మృతిలో ఉండేవారు. దేహము, దేహసంబంధీకులు, దేహపదార్థాలు, వ్యక్తులు ఆకర్షితం చేయకూడదు. బ్రహ్మాబాబాకి సంకల్పం కూడా ఇతరుల వైపు ఉండేది కాదు. సంకల్పంలో కూడా ఒకే బాబా ఉండేవారు. కొంచెంగా అయినా ఎవరి పట్ల అయినా, ఏగుణం గురించి అయినా మంచి సంస్కారం గురించి అయినా విశేష తగుల్పాటు ఉంటే వారిని నమ్మకధారి అని అనరు. అందరి విశేషతలపై, బేహద్ విశేషతపై ఆకర్షితం అవ్వటం ఇది వేరే విషయం కానీ విశేషంగా వ్యక్తికి లేదా వైభవానికి ఆకర్షితం అయితే నమ్మకధారి అని అనరు.

శివపరమాత్మ మహావాక్యం :-(9-1-95) బ్రహ్మాబాబా ఒక్కరినే అనుసరించాలి. కొందరు అక్కయ్యలను,అన్నయ్యలను అనుసరించాలి అని అనుకుంటున్నారు కానీ వారు కూడా ఎవరిని అనుసరిస్తున్నారు? వారు కూడా బ్రహ్మాబాబానే అనుసరిస్తున్నారు కనుక మీరు వారిని అనుసరించటం కాదు. డైరెక్ట్‌గా బ్రహ్మాబాబాను ఎందుకు అనుసరించరు? అందరు బ్రహ్మాకుమారులే కదా అక్కయ్యల,అన్నయ్యల కుమారులు కాదు కదా! మనకి తండ్రి ఎవరు? బ్రహ్మాబాబా కదా! మరి శివబాబా తండ్రిని అనుసరించమని చెప్పారా లేక అక్కయ్యలను, అన్నయ్యలను అనుసరించమని చెప్పారా? అందరిలో విశేషత చూడండి, గుణాలను గ్రహించండి కానీ తండ్రిని అనుసరించండి. దారి చూపించేవారు

శివబాబా ఒక్కరే. అన్నయ్య లేక అక్కయ్యలు ఎవరు దారి చూపించరు. సాకారంగా బ్రహ్మాబాబాని శివబాబా ఉదాహరణగా చూపించారు. బ్రహ్మాబాబాని చూడలేదు కదా అనుసరించటం ఎలా అనుకుంటున్నారా? అనుసరించటం అంటే బాబా అడుగుపై అడుగు వేయటం.

శివపరమాత్మ మహావాక్యం :-**(18-1-94)** ఎప్పుడైతే బ్రహ్మాబాబా మరియు శివబాబా కంబైండ్ అయ్యారో అప్పుడే బ్రహ్మాబాబా కూడా తయారయ్యారు. పరమాత్మ ప్రవేశించిన వెంటనే బ్రహ్మ యొక్క కర్తవ్యం ప్రారంభం అయ్యింది. అవ్యక్త రూపం యొక్క చరిత్ర కూడా అతీతమైనది మరియు ప్రియమైనది. అవ్యక్తం అవ్వటం అంటే సర్వ కార్యాలు తీవ్రంగా చేయటం సమయం తీవ్రంగా పరివర్తన అవుతుంది మరియు సేవ కూడా తీవ్రంగా జరుగుతుంది. బ్రహ్మాబాబాతో పాటు అవ్యక్త పాత్రలోకి వెళ్ళిన ఆత్మలకి లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్ అనే వరదానం లభించింది.

శివపరమాత్మ మహావాక్యం :-**(25-1-94)** శ్రేష్ఠకర్మకి గుర్తు బ్రహ్మాబాబా. ఆయన ఎప్పుడు నెంబర్‌వన్‌గా పురుషార్థం చేసేవారు అందువలనే అందరు బాబా సమానంగా అవ్వాలి.

శివపరమాత్మ మహావాక్యం :-**(26-11-94)** బ్రహ్మాబాబా హీరో పాత్రధారి అయి విశేష పాత్ర అభినయించారు. అదేవిధంగా  మీరు కూడా హీరో పాత్రధారి అయ్యి విశేషపాత్ర అభినయించండి.

శివపరమాత్మ మహావాక్యం :-**(18-1-95)** బ్రహ్మాబాబా కర్మతీతంగా అంటే సంపన్నంగా అయ్యే ప్రేరణ ఇస్తున్నారు. ఏవిధంగా అయితే సాకారంలో బ్రహ్మాబాబా ఉదాహరణగా అయ్యారో అదేవిధంగా దేహంలో ఉంటూ విదేహి అంటే కర్మాతీత స్థితిలో సదా ఉండాలి. ఈ విధంగా బాబాను అనుసరించండి. ఎప్పటి వరకు దేహం ఉంటుందో మరియు కర్మ క్షేత్రంలో పాత్ర అభినయిస్తారో అప్పటి వరకు కర్మలేకుండా ఉండలేరు కానీ కర్మాతీతంగా అంటే కర్మ చేస్తూ కర్మ బంధనకి అతీతంగా ఉండాలి.

శివపరమాత్మ మహావాక్యం :-**(22-12-95)** బ్రహ్మాబాబా సాధారణంగా కనిపించేవారు చాలా సాధారణంగా ఉండేవారు అదేవిధంగా ఆది నుండి ఇప్పటి వరకు బ్రాహ్మణుల యొక్క నియమం - ఏ పని చేసినా అది బాగా సాధారణంగా ఉండకూడదు. మరియు బాగా ఆర్భాటంగా ఉండకూడదు. మధ్యరకంగా ఉండాలి. సేవాకేంద్రం కూడా ఆవిధంగానే ఉండాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-96) బ్రహ్మాబాబా సంపూర్ణ నష్టోమోహ స్మృతి స్వరూపంగా ఉండేవారు. గీతలో 18వ అధ్యాయము యొక్క సారం చెప్తారు కదా! భగవంతుడు అర్జునుడిని నష్టోమోహ స్మృతి స్వరూపంగా చేసారు అని. ఇది బ్రహ్మాబాబాకి స్మృతిచిహ్నం అంటే జనవరి 18 కి స్మృతిచిహ్నం బ్రహ్మాబాబాకి పిల్లలపై చాలా స్నేహం ఉండేది. కానీ మోహం ఉండేది కాదు. స్వార్ధంతో కూడిన దానిని మోహం అంటారు కానీ బ్రహ్మాబాబాలో స్వార్ధం ఉండేది కాదు సేవార్ధం పిల్లలపై స్నేహం ఉండేది. పిల్లల వెంట ఉంటూ పిల్లలను ఎదురుగా చూస్తూ కూడా ఎవరి దేహరూపము యొక్క స్మృతి ఉండేది కాదు అతీతంగా మరియు ప్రియంగా ఉండేవారు. నాది అనే భావన ఉండేది కాదు. దేహాభిమానంతో కూడా నష్టోమోహ అయ్యారు ఈవిధంగా ఫాలోఫాదర్ చేయండి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-96) అవ్యక్త దినోత్సవం ప్రపంచంలో అజ్ఞాని ఆత్మలకు పరమాత్ముని కార్యం తెలియ చేయటానికే ఉంది. ఎందుకంటే చాలా మంది ప్రజలు బ్రహ్మాబాబాని చూసి బ్రహ్మాకుమారీలు ఈ బ్రహ్మనే భగవంతునిగా భావిస్తారు. వీరికి బ్రహ్మయే పరమాత్మ అని వారు అనుకుంటున్నారు. బ్రహ్మాబాబా యొక్క సాకార పాత్ర పరివర్తన అయినప్పుడు కూడా ఇక బ్రహ్మాకుమారీల భగవంతుడు వెళ్ళిపోయారు ఇక వీరి పని ఈరోజు కాకపోతే రేపు అయినా అయిపోతుంది అని అనుకున్నారు. కానీ మీకు తెలుసు కదా! బ్రహ్మ ద్వారా కార్యం చేయించేవాడు పరమాత్మ. అందువలన ఇది అంతిమ వరకు జరుగుతూనే ఉంటుంది. ఇది పరమాత్మ యొక్క కార్యం. వ్యక్తి యొక్క కార్యం కాదు. ఆ తర్వాత వీరిని ఏదో ఒక శక్తి నడిపిస్తుంది అని తెలుసుకున్నారు కానీ ఇప్పటికి కూడా పరమాత్మని గ్రహించలేదు. ఆశక్తి ఏమిటో అని అనుకుంటున్నారు. చివరికి అందరు ఇది బ్రహ్మ యొక్క కార్యం కాదు పరమాత్మ బ్రహ్మ ద్వారా చేయిస్తున్నారు అని అర్ధం చేసుకుంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-6-96) చాలా మంది పిల్లలు సాకార బ్రహ్మాబాబా యొక్క పాత్ర ఇంత తొందరగా ఎందుకు పూర్తి అయిపోయింది. మేము కూడా చూసేవాళ్ళం కదా అని అనుకుంటున్నారు. మేము కూడా కలుసుకునే వాళ్ళం కదా! అని అనుకుంటున్నారు కానీ కల్పపూర్వం యొక్క మహిమ ఉంది కదా కౌరవసేనకి నిమిత్తమైన మహారధీలకు ఎవరి ద్వారా కళ్యాణం జరిగింది? శక్తుల ద్వారానే జరిగింది. శక్తులకు కూడా డ్రామాలో సాకారపాత్ర నిర్ణయించబడి ఉంది. మాతృశక్తి లేకుండా విశ్వకళ్యాణం జరగటం అసంభవం అనే విషయాన్ని అందరు అంగీకరిస్తారు.

శివపరమాత్మ మహావాక్యం :-**(18-1-96)** బ్రహ్మాబాబా ఫరిస్తాగా ఎందువలన అయ్యారు? సాకార పాత్రని ఎందువలన పరివర్తన చేసారు? అని అనుకుంటున్నారు. కానీ ఆయన ఫరిస్తాగా కాకపోతే ఇంతమంది ఆత్మలు బాబా దగ్గరకి చేరుకునేవారు కాదు ఎందుకంటే వాయుమండలం యొక్క తరంగాలు విశ్వసేవ య్మొ కార్యాన్ని తేలిక చేస్తున్నాయి. ఎక్కువమంది పిల్లల యొక్క భాగ్యాన్ని తెరవటానికే బ్రహ్మాబాబా ఫరిస్తాగా అయ్యారు. ఇప్పుడు ఫరిస్తారూపంలో చాలా తీవ్రంగా సేవ జరుగుతుంది. శివబాబా కార్యాన్ని ప్రత్యక్షం చేయడానికే బ్రహ్మాబాబా అవ్యక్తం అయ్యారు.

శివపరమాత్మ మహావాక్యం :-**(10-3-96)** శివబాబా, బ్రహ్మాబాబా శరీరాన్ని ఆధారంగా తీసుకున్నారు. అప్పుడే మీరు బ్రాహ్మణులు అయ్యారు. అందువలనే బ్రహ్మాకుమారీలు అంటున్నారు. శివకుమారీలు అనటంలేదు. నిరాకారి బాబా కూడా ఆధారంగా తీసుకున్నారు. అదేవిధంగా ఇప్పుడు బ్రహ్మాబాబా కూడా అవ్యక్త రూపం ఆధారం తీసుకుని పాలన చేస్తున్నారు. కనుక ఆత్మకి ఆధారంలేకుండా ఏమీ చేయలేదు.

శివపరమాత్మ మహావాక్యం :-**(1-2-94)** బ్రహ్మాబాబా సదా అలసిపోని సేవాధారిగా ఉండేవారు. పురుషార్థం యొక్క వేగంలో అలిసిపోయేవారు కాదు. స్వయం ఎగురుతూ ఇతరులను కూడా ఎగిరింపచేసేవారు.

శివపరమాత్మ మహావాక్యం :-**(13-11-97)** బ్రహ్మాబాబాతో పాటు స్థాపనలో ఆత్మలు నిమిత్తమయ్యారు. మేము క్రొత్తవారం మేము చిన్న పిల్లలము అని ఆలోచించలేదు. కానీ సమయం సమీపంగా వచ్చేసరికి చిన్నవారు మరియు క్రొత్త వారు కూడా తీవ్ర పురుషార్థం చేయాలి. ఇప్పుడు డ్రామా నియమప్రమాణంగా అందరూ వానప్రస్తస్థితిలో ఉన్నారు.

శివపరమాత్మ మహావాక్యం :-**(18-1-97)** విశేషంగా బ్రహ్మాబాబా పిల్లలను ఆహ్వానము చేస్తున్నారు - పిల్లలూ! నా సమానంగా తయారవ్వండి, వతనానికి వచ్చేయండి, ఇక యుద్ధం చేయటం బంద్ చేయండి అని.

శివపరమాత్మ మహావాక్యం :-**(18-1-97)** విశేషంగా బ్రహ్మాబాబా పిల్లల యొక్క రిజల్ట్ చూస్తున్నారు. కానీ ఏమి కనిపించింది? సమర్థ దినోత్సవం జరుపుకుంటున్నారు. కానీ సదాకాలికంగా సమర్థవంతంగా

తయారవ్వాలి .ఇప్పుడు ఫలితం ప్రకారం  స్వయం మీరు బాబా యొక్క జ్ఞానంతో జ్ఞానస్వరూపం అయ్యారు కానీ ఇప్పుడు మాయ యొక్క జ్ఞానంతో కూడా జ్ఞానస్వరూపం అవ్వాలి అంటే మాయ అంటే ఏమిటి? అది ఏవిధంగా వస్తుంది? ఈ జ్ఞానం కూడా ఉండాలి. మాయపై దయ చూపించకండి. విశ్వంలో సర్వాత్మలపై దయ చూపించండి.

శివపరమాత్మ మహావాక్యం **(18-1-97)** బ్రహ్మాబాబా పిల్లలు ఏవిధంగా ఉన్నా కానీ శిక్షణాదాత అయ్యి శిక్షణ కూడా ఇచ్చేవారు కానీ శిక్షణతో పాటు మనస్సులో ప్రేమ ఉంచుకునేవారు. ప్రేమకి గుర్తు - ప్రతి ఆత్మపట్ల, ఎవరైనా కానీ, ఏవిధంగా ఉన్నా కానీ తన యొక్క శుభభావనతో, శుభకామనతో పరివర్తన చేసేవారు. మాయకి వశమైన ఆత్మని కూడా పరివర్తన చేసేవారు. అసహ్య భావన వచ్చేది కాదు. ఈ ఆత్మ మారదు, ఈ ఆత్మ ఇంతే అనేవారు కాదు. అదేవిధంగా ఇప్పుడు మనం కూడా దయాహృదయులై అయ్యి బలహీన ఆత్మలకి శక్తి యొక్క సహయోగం ఇవ్వాలి. ఈరోజుల్లో శిక్షణ ఇస్తుంటే ఎవరు వినటంలేదు.ప్రేమతో, శుభబావనతో చెప్పాలి. బ్రహ్మాబాబాకి ఈరోజు ఈ పిల్లవాడు తప్పు చేసాడు అని తెలిసేది తెలిసినా కానీ ఆ పిల్లవాడికి పద్ధతితో, యుక్తితో శిక్షణ ఇచ్చేవారు. వారికి బాబా ప్రేమ కూడా ఇచ్చేవారు. దానితో వారు బాబా నాకు కూడా ప్రేమ ఇస్తున్నారు అని భావించేవారు. తర్వాత వారు ఆ ప్రేమతో తమ తప్పుని కూడా అనుభవం చేసుకునేవారు ఈవిధంగా బ్రహ్మాబాబాను అనుసరించండి.

శివపరమాత్మ మహావాక్యం **(18-1-97)** బ్రహ్మాబాబా పిల్లల యొక్క ఒక విషయంలో తారీఖు అభిమానిగా ఉన్నారు. నా ఒక్కొక్క పిల్లవాడు జీవన్ముక్తులుగా ఎప్పుడవుతారు? అని ఎదురుచూస్తున్నారు. అంతిమంలో జీవన్ముక్తులుగా అవుతాము అని అనుకోకండి. చాలా సమయం యొక్క జీవన్ముక్తిస్థితి యొక్క అనుభవం చాలా సమయం జీవన్ముక్తి రాజ్యభాగ్యానికి అధికారిగా చేస్తుంది. ఈ సమయంలో మనం జీవన్ముక్తులుగా అయితే మన స్థితి యొక్క ప్రభావం ద్వారా జీవనబంధనలో ఉన్న ఆత్మల బంధన సమాప్తి అయిపోతుంది. ఈ సేవ చేయాలి కనుక బ్రహ్మాబాబా ఈ స్థితిలో ఎప్పుడు తయారవుతారు అని తారీఖు అడుగుతున్నారు. ఆ తారీఖు చెప్పండి.

శివపరమాత్మ మహావాక్యం **:-(18-1-97)** బ్రహ్మాబాబా ఆది నుండి ఆత్మ యొక్క పాఠాన్ని చాలా గట్టిగా (పక్కాగా) చేసుకునేవారు. నేను ఆత్మ, కుటుంబంలో వారు కూడా ఆత్మ ఇలా ఒక్కొక్కరి పేరున వీరు ఆత్మ అని వ్రాసేవారు. నేను ఆత్మ, ఫలానా వారు ఆత్మ ఇలా డైరీలు కూడా నింపుకునేవారు.

మీరు ఇంతగా ఆత్మ యొక్క పాఠాన్ని పక్కాగా చేసుకున్నారా? నేను సేవాధారిని ఈ పాఠమే కాదు, నేను ఆత్మ, సేవాధారిని ఈ పాఠం ద్వారా జీవన్ముక్తులుగా అవుతారు. ఈరోజు శరీరంలోకి పై నుండి అవతరిస్తున్న అవతార ఆత్మను అని ఇలా భావిస్తే యుద్ధం చేయవలసిన అవసరం ఉండదు. అన్ని విషయాలలో బిందువు పెట్టగలరు.

శివపరమాత్మ మహావాక్యం :-**(18-1-97)** బ్రహ్మాబాబా అర్పణ అయ్యేటప్పుడు రేపటి విషయం గురించి ఆలోచించారా? వెంటనే దానం చేసి మహాపుణ్యం సంపాదించుకున్నారు. తీవ్రపురుషార్థం చేసారు. మొదట పురుషార్థం చేసారు. రేపటి విషయం గురించి ఆలోచించలేదు కదా! పరివారం ఎలా నడుస్తుంది? ఏమౌతుంది? అని ఆలోచించలేదు. ఈరోజు ఏదైతే జరుగుతుందో అది మంచిది మరియు రేపు జరగబోయేది కూడా మంచిదే అని ఆలోచించేవారు. వెంటనే దానం చేసి మహాపుణ్యం సంపాదించుకుని నెంబర్‌వన్ అయ్యారు. ఇప్పుడు పిల్లలు కూడా తక్షణమే దాని అవ్వాలి. సంకల్పం రాగానే వెంటనే దానం చేసి మహాబలి అవ్వాలి. మొదటి డివిజన్‌లోకి రావాలంటే మొదటి నెంబర్ అయిన బ్రహ్మాబాబాను ఫాలో చేయాలి. ఫాలో చేయటం సహజమే కదా! బ్రహ్మాని కాపీ చేయండి.

శివపరమాత్మ మహావాక్యం :-**(7-11-95)** బ్రహ్మాబాబా యొక్క విశేషతలు చూడండి. బ్రహ్మాబాబా సమానంగా అవ్వండి. ఒకటి, రెండు విషయాలు తక్కువైనా పర్వాలేదు కానీ అన్ని విషయాలలో సమానంగా అవ్వాలి. బ్రహ్మాబాబాకి, శివబాబాకి ఇష్టమైనది ఏమిటి? పవిత్రత. పవిత్రత యొక్క పరిభాష చాలా గుహ్యమైనది. పవిత్రత ఉన్నచోట సత్యత, స్వచ్ఛత కూడా ఉంటాయి. ఈ పవిత్రత విషయం కారణంగానే బ్రహ్మాబాబాకి చాలా నిందలు వచ్చాయి. పవిత్రత అంటే బ్రహ్మచర్య విషయం పాలన చేయటం సాధారణమైన విషయం కానీ మీరు ఇప్పుడు చిన్నతనంలో లేరు వానప్రస్థీలుగా ఉన్నారు కనుక నేను బ్రహ్మచారిగా ఉన్నాను, పవిత్రంగానే ఉన్నాను అని దీనిలోనే సంతోషం అయిపోకండి. ఇప్పుడు దృష్టి,వృత్తిలో పవిత్రత నింపుకోండి. ఇది అండర్‌లైన్ చేసుకోండి. సంకల్పాన్ని శుద్ధంగా, జ్ఞానస్వరూపంగా, శక్తి స్వరూపంగా చేసుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :-**(27-2-96)** బ్రహ్మాబాబా సాకార స్వరూపంలో పిల్లల వెంట ఉండేవారు, విద్యార్థిగా ఉండేవారు.సత్యత మరియు పవిత్రత విషయంలో ఎంత వ్యతిరేకత వచ్చినా చలించారా? మీరు డైరెక్ట్‌గా అలా చెప్పకండి అని అనేవారు కానీ బాబా భయపడ్డారా? సత్యతాశక్తి ధారణ చేయటంలో సహనశీలతా గుణం కూడా కావాలి కానీ ఆ ఓటమి ఆ సమయానికి ఓటమి అయినా కానీ దానిలో సదాకాలికంగా విజయం లభిస్తుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(27-2-96) చాలా మంది పిల్లలు మహారథీలు కూడా బ్రహ్మాబాబా సమానంగా నడుస్తున్నారు కదా కనుక వారిని అనుసరిస్తున్నాము అని అంటున్నారు. బ్రహ్మా ఎదురుగా లేరు కదా  అని అనుకుంటున్నారు. మహారథీలు ఎదురుగా ఉన్నారు కనుక వారిని అనుసరిస్తున్నాము అని అంటున్నారు కానీ మహారథీలు కూడా మిక్స్ చేస్తున్నారు, చతురతతో నడుస్తున్నారు అంటే ఆ సమయంలో ఆ మహారథి, మహారథి కాదు. ఆ ఆత్మ గ్రహచారంలో ఉంది అందువలన శివబాబా ఏమి స్లోగన్ ఇచ్చారు? ఫాలోఫాదర్ అని చెప్పారా? ఫాలో సిస్టర్ (అక్కయ్యని అనుసరించండి), ఫాలో బ్రదర్ (అన్నయ్యని అనుసరించండి) అని చెప్పారా? సాకార కర్మలో బ్రహ్మాబాబాను ఎదురుగా ఉంచుకోండి, చాలా మంచి పిల్లలు ఉన్నారు వారు కూడా బ్రహ్మాబాబానే అనుసరిస్తున్నారు కనుక మీరు ఫాలోఫాదర్ అవ్వాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(27-2-96) శ్రీకృష్ణుడి గురించి చిత్రాలలో చూపిస్తారు కదా! తుఫాను వచ్చి నీరు పెరిగిపోతే సర్పం ఛత్రఛాయ అయ్యింది అని కానీ అది స్థూలంగా చూపించారు వాస్తవానికి అది సూక్ష్మవిషయం. ఎవరైతే ఫరిస్తాగా అవుతారో వారి ఎదురుగా ఏ పరిస్థితి వచ్చినా, ఏ విఘ్నం వచ్చినా స్వయంగా శివబాబా మీకు ఛత్రఛాయగా అవుతారు చేసి చూడండి. ఆదిలో మీరు 14 సంవత్సరాలు తపస్సు చేసారు అప్పుడు ఎన్ని రకాలైన విఘ్నాలు వచ్చాయి అయినా కానీ మీకు ఏమైనా అయ్యిందా? బాప్‌దాదా మీకు ఛత్రఛాయ అయ్యారు కదా! ఎంత పెద్ద,పెద్ద సమస్యలు వచ్చాయి! రాజకీయనాయకులు, గురువులు మొత్తం అందరు వ్యతిరేకం అయిపోయారు, బ్రహ్మాకుమారీలు మీరు ఒక్కరే ఉన్నారు అయినా అచంచలంగా ఉన్నారు. బికారీ జీవితాన్ని కూడా ప్రత్యక్షంగా చూసారు. ఇలా తపస్యా సమయంలో రకరకాలైన విఘ్నాలు చూసారు. కత్తులతో రౌడీలు కూడా వచ్చారు. అయినా కానీ శివబాబా యొక్క ఛత్రఛాయ ఉంది కదా ఏదైనా నష్టం జరిగిందా? పాకిస్తాన్ విడిపోయినప్పుడు ప్రజలందరు అలజడితో ఉన్నారు అన్నీ వదిలి పారిపోయారు మీ సామానులతో టెన్నిస్ కోర్టు అంతా నిండిపోయింది. అప్పట్లో సింధు వారు వ్యతిరేకంగా ఉండేవారు, నిందించేవారు కూడా అలాంటి వారు తమ దగ్గరున్న మంచి,మంచి వస్తువులు వదలలేక మీరు దాచుకోండి అని నమస్కారం చేసి ఇచ్చేసి వెళ్ళిపోయారు. ఆ సమయంలో ప్రజలకు అలజడిగా ఉంది కానీ బ్రహ్మాకుమారీలకు మాత్రం 5 రూపాయలలోనే బండెడు కాయగూరలు దొరికేవి, ఆనందంతో తినేవారు,ప్రజలు భయపడుతుంటే మీరు నాట్యం చేసారు. ఇలా ప్రత్యక్షంగా జరిగింది కదా!

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-95) బ్రహ్మాబాబాని, శివబాబాని చూడండి. ఇతరులు ఎవ్వరినీ చూడవద్దు. ఒకవేళ ఎవరైనా మోసపోతుంటే మమ్మల్ని అనుసరించకూడదు అని చెప్పి వారిని ఆ మోసం నుండి విడిపించటం మహారథుల పని.

శివపరమాత్మ మహావాక్యం :-(12-12-98) బ్రాహ్మణాత్మల ప్రతి కర్మ, ప్రతి సంకల్పం బ్రహ్మాబాబా సమానంగా ఉండాలి. ఏ సంకల్పం చేసినా, ఏ కర్మ చేసినా, ఏ మాట మాట్లాడినా అది బ్రహ్మాబాబా సమానంగా ఉందా? అని పరిశీలించుకోండి. లేకపోతే అది చేయకండి. బ్రహ్మాబాబా అడుగు ఒక విధంగా, మన అడుగు మరోవిధంగా ఉంటే బాబా సమానంగా అయ్యే లక్ష్యం యొక్క గమ్యానికి చేరుకోలేరు. ప్రతి అడుగు బాబా యొక్క అడుగుపై వేస్తే , బాబాని అనుసరిస్తే సదా సహజపురుషార్థిగా అవుతారు మరియు సంపూర్ణత యొక్క గమ్యానికి చేరుకోగలరు.

శివపరమాత్మ మహావాక్యం :-(12-12-98) బ్రహ్మాబాబా సూక్ష్మవతనంలో పిల్లలందరికి సంపూర్ణ అవ్యక్త ఫరిస్తాగా అయ్యే ఆహ్వానం చేస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క మధుర ఆహ్వానము యొక్క ధ్వని వినిపిస్తుందా? రండి పిల్లలు, మధురమైన పిల్లలు తొందర తొందరగా రండి అని ఆహ్వానిస్తున్నారు కనుక బ్రహ్మాబాబా యొక్క ధ్వని వినండి మరియు గ్రహించండి.

శివపరమాత్మ మహావాక్యం :-(12-12-98) బ్రహ్మాబాబా ఇదే చెప్తున్నారు, పిల్లలు 99వ సంవత్సరంలో ఏమౌతుంది అని ఆలోచిస్తున్నారు కానీ ఆ ఆలోచనలో ఉండటం కాదు. స్వయం బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తాగా అయ్యే లక్ష్యానికి చేరుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :-(12-12-98) బ్రహ్మాబాబా పిల్లలకు విశ్వకళ్యాణం యొక్క కార్యం ఇచ్చి సేవ యొక్క వేగాన్ని తీవ్రం చేయడానికి అవ్యక్తం అయ్యారు. ఇప్పుడు నలువైపుల దాని యొక్క ప్రత్యక్షతను చూస్తున్నారు. దేశంలో మరియు విదేశంలో అవ్యక్తబ్రహ్మ ద్వారా చాలా తీవ్రంగా సేవ జరుగుతుంది. సేవ యొక్క తీవ్రతకు నిమిత్తంగా బ్రహ్మాబాబా అయ్యారు. రాజ్యాధికారి ఒక బ్రహ్మాయే అవ్వరు పిల్లలు కూడా రాజ్యాధికారి అవ్వాలి అందువలనే సాకారంలో పిల్లలనే నిమిత్తంగా చేసారు. అంతిమంలో పిల్లలందరు వ్యక్తంలో ఉంటే అవ్యక్త ఫరిస్తాగా అయ్యి విశ్వకళ్యాణం యొక్క సేవను తీవ్రతగా చేసి సమాప్తి చేయాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(30-3-98))బ్రహ్మాబాబా ఎదురుగా ఏ ఆత్మ వచ్చినా కానీ ఏ అనుభూతి లేకుండా ఖాళీగా వెళ్ళేది కాదు అదేవిధంగా మీ ఎదురుగా వచ్చిన ఆత్మకి కూడా ఏదోకటి ఇచ్చి పంపించాలి, ఖాళీగా వెళ్ళకూడదు. ఖజానాతో నిండుగా ఉన్నవారు ఇతరులకి ఏదోకటి ఇవ్వకుండా ఉండలేరు.

శివపరమాత్మ మహావాక్యం :-(30-12-98) బ్రహ్మాబాబా సంస్కారమే బ్రాహ్మణ సంస్కారం. బ్రాహ్మణ జీవితంలో నా సంస్కారం, నా స్వభావం అనే మాటలు రాకూడదు. ఇలాంటి మాటలు వస్తే బ్రహ్మాకుమారీలు అవ్వరు, క్షత్రియకుమారీలు అవుతారు. నా సంస్కారం అనే మాట పొరపాటున కూడా మాట్లాడకండి. బ్రహ్మాకుమారీ, కుమారులు అని తప్ప రెండవ పేరు లేదు కదా! నా సంస్కారం అనే మాట పొరపాటున కూడా మాట్లాడకండి. బ్రాహ్మణజీవితం అంటే బ్రహ్మాబాబా యొక్క అడుగులో అడుగు వేయటం.

శివపరమాత్మ మహావాక్యం :-(12-12-98) 99వ సంవత్సరంలో ఇదే ధ్యాస ఉంచుకోండి - బ్రహ్మాబాబా సమానంగా నా యొక్క ప్రతి అడుగు ఉండాలి అని. విషయాలను చూడకండి, మిమ్మల్ని మీరు చూసుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-99) బ్రహ్మాబాబా పిల్లలకు వెన్నెముక అయ్యి తన పిల్లలను సాకారరూపంలో విశ్వ వేదికపై ప్రత్యక్షం చేసారు. బ్రహ్మాబాబా గుప్త రూపంలో కార్యం చేయిస్తున్నారు. వేరు అవ్వలేదు, వెంటే ఉన్నారు కానీ గుప్తరూపంలో కార్యం చేయిస్తున్నారు. ఇప్పుడు కూడా ప్రతి ఒక బిడ్డకు ఛత్రఛాయ అయ్యి పాలనా కర్తవ్యాన్ని చేస్తున్నారు. ఎలా అయితే తల్లి పిల్లలకు ఛత్రఛాయ అవుతుందో అలాగే బ్రహ్మా తల్లి అమృతవేళ నుండి పిల్లలను సంభాళిస్తారు. సాకారంలో పిల్లలే నిమిత్తులు కానీ భాగ్యవిధాత బ్రహ్మా తల్లి ప్రతి బిడ్డ యొక్క భాగ్యాన్ని చూసి పిల్లలకు విశేష శక్తి, ధైర్యం, ఉత్సాహ, ఉల్లాసాలను ఇచ్చి పాలన చేస్తుంటారు. శివబాబా తోడుగా అయితే ఉంటారు కానీ విశేషంగా బ్రహ్మాబాబాకి పాలన యొక్క పాత్ర ఉంది.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-99) బ్రహ్మాబాబా ప్రతి బిడ్డకు స్నేహానికి బదులుగా వరదానాల భండారాను పంచుతున్నారు. ఏ బిడ్డ అయితే అవ్యక్తస్థితిలో స్థితులై కలయిక జరుపుకుంటారో ఆ ప్రతి బిడ్డకు ఏ వరదానం కావాలంటే ఆ వరదానం సహజంగా ప్రాప్తిస్తుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-99) బ్రహ్మాబాబా యొక్క గుణాలు మీ ముఖం మరియు మూర్తి ద్వారా కనిపించాలి. వీరి నయనాలు, వీరి మాటలు, వీరి వృత్తి, వీరి వైబ్రేషన్స్ అతీతమైనవి అని అనిపించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-99) మధువనంలో బ్రహ్మాబాబా యొక్క కర్మ సాకారంగా జరిగిన కారణంగా ఈ భూమిలో తపస్సు, కర్మ మరియు త్యాగం యొక్క తరంగాలు నిండి ఉన్న కారణంగా సహజంగా ఇది ఒక అతీతమైన ప్రపంచం అని అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే అక్కడ బ్రహ్మాబాబా మరియు విశేష పిల్లల యొక్క వైబ్రేషన్స్ ద్వారా వాయుమండలం అలౌకికంగా తయారైఉంది అలాగే ఏ పిల్లలు ఎక్కడ ఉంటున్నా కానీ ఏ కర్మక్షేత్రమైనా, ప్రతి ఒక్క బిడ్డ ద్వారా బాబా సమానమైన గుణాలు, కర్మ మరియు శ్రేష్టవృత్తి యొక్క వాయుమండలం అనుభవంలోకి రావాలి దీనినే బాబా సమానంగా అవ్వటం అని అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-99) బ్రహ్మాబాబా అంతిమఘడియ వరకు పిల్లలకు చాలా సాధనాలు ఇచ్చారు కానీ స్వయం సాధనాల ప్రయోగానికి దూరంగా ఉన్నారు. ఉంటూ కూడా దూరంగా ఉండటాన్నే వైరాగ్యం అని అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(13-2-99) బ్రహ్మాబాబా సమానంగా ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలో పవిత్రత -వీరినే బ్రహ్మాచారి మరియు బ్రహ్మాచారి అంటారు. ప్రతి మాటలో పవిత్రత యొక్క వైబ్రేషన్స్ నిండి ఉండాలి. ప్రతి సంకల్పంలో పవిత్రత యొక్క గొప్పతనం ఉండాలి. ప్రతి కర్మలో కర్మ మరియు యోగం అంటే కర్మయోగి యొక్క అనుభవం అవ్వాలి - వీరినే బ్రహ్మాచారి అని అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(13-2-99) బ్రహ్మాబాబా యొక్క ప్రతి మాట మహావాక్యంలా ఉండేది, సాధారమైనది కాదు.ఎందుకంటే మీ జన్మయే సాధారమైనది కాదు, అలౌకికమైనది. అలౌకికత అంటే పవిత్రత కనుక మన మాటను బాబా సమానంగా చేసుకోవాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(15-3-99) బ్రహ్మాబాబా పురుషార్థంలో చాలా శ్రమ చేసారు. రోజూ దర్బార్ పెట్టుకునేవారు అప్పుడే కర్మాతీతంగా అయ్యారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2000) బ్రహ్మాబాబా శివబాబా ద్వారా లభించిన సర్వశక్తులను పిల్లలకు అర్పణ చేసారు ఈవిధమైన అలౌకిక అర్పణ ఎవరు చేయలేరు. శివబాబా,బ్రహ్మాబాబాని సాకారంలో నిమిత్తంగా చేసారు. బ్రహ్మాబాబా పిల్లలకు నిమిత్తభవ! అనే వరదాన్ని ఇచ్చి అర్పణ చేసారు. ఈ అర్పణ పిల్లలలో సహజంగా శక్తులను అనుభవం చేయిస్తుంది. ఎందుకంటే ఇవి పరమాత్మ అర్పించటం ద్వారా లభించిన శక్తులు కనుక వీటిలో శ్రమ ఉండదు. ఈ శక్తులను విశేషమైన పిల్లలకు బ్రహ్మాబాబా అర్పణ చేసారు. ఆ ఆదిరత్నాలు మరియు నిమిత్తపిల్లలు ఆ శక్తులను మంచిగా కార్యంలో ఉపయోగించారు ఆ అర్పణ కారణంగానే ఈరోజు వరకు బ్రాహ్మణ పరివారం రోజురోజుకి పెరుగుతున్నారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2000) బ్రహ్మాబాబా యొక్క త్యాగం డ్రామాలో విశేషంగా నిర్ణయించబడి ఉంది. ఆది నుండి బ్రహ్మాబాబా యొక్క త్యాగం మరియు పిల్లలైన మీ యొక్క భాగ్యం నిర్ణయించబడి ఉంది. త్యాగంలో అందరికంటే మొదటి నెంబర్ ఉదాహరణగా బ్రహ్మాబాబా అయ్యారు. అన్నీ లభిస్తున్నప్పటికీ త్యాగం చేయగలడాన్నే త్యాగం అని అంటారు. సమయానుసారం లేదా సమస్యల అనుసారం త్యాగం చేయడాన్ని శ్రేష్టత్యాగం అని అనరు. ఆది నుండి బ్రహ్మాబాబాను చూడండి - తనువు, మనస్సు, ధనం, సంబంధాలు సర్వప్రాప్తులు ఉన్నప్పటికీ త్యాగం చేసారు. శరీరాన్ని కూడా త్యాగం చేసారు. అన్ని సాధనాలు ఉన్నప్పటికీ స్వయం పాతవాటిలోనే ఉన్నారు. సాధనాలు ప్రారంభమయినప్పటికీ సాధనలో స్థిరంగా ఉన్నారు. బ్రహ్మాబాబా యొక్క ఈ తపస్సు పిల్లలైన మీ భాగ్యం తయారుచేసింది. డ్రామానుసారం త్యాగానికి ఉదాహరణగా బ్రహ్మాబాబాయే నిమిత్తం అయ్యారు మరియు ఈ త్యాగమే సంకల్పశక్తి ద్వారా సేవ చేసే విశేషపాత్రను ఇచ్చింది. క్రొత్త,క్రొత్త పిల్లలు సంకల్పశక్తి ద్వారా తీవ్రవృద్ధిని పొందుతూ ఉన్నారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2000) ఎలా అయితే బ్రహ్మాబాబా యొక్క త్యాగం మరియు తపస్సు మరియు సేవ యొక్క ఫలం పిల్లలైన మీకు లభిస్తుందో అదేవిధంగా ప్రతి ఒక్కరు మీ యొక్క త్యాగం, తపస్సు మరియు సేవ యొక్క తరంగాలను విశ్వంలో వ్యాపింపచేయండి.

శివపరమాత్మ మహావాక్యం :-(15-2-2000) బ్రహ్మాబాబా యొక్క విశేష సంస్కారం - తక్షణదానం మహాపుణ్యం. జీవితం ప్రారంభం నుండి ప్రతి కార్యంలో తక్షణదానం చేసారు మరియు తక్షణమే పని కూడా చేసారు. బ్రహ్మాబాబా యొక్క విశేషత - నిర్ణయశక్తి సదా తీవ్రంగా ఉండేది. కర్మలో బ్రహ్మాబాబాను అనుసరించాలి మరియు స్థితిలో శివబాబాను అనుసరించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(25-11-2000) ప్రతి ఒక్క సేవాకేంద్రాలలో, ప్రతి ఒక్క ప్రవృతి స్థానంలో అక్కడ, ఇక్కడ బ్రహ్మాబాబా చిత్రాలు చాలా పెట్టి ఉన్నాయి.అవ్యక్తబాబా యొక్క చిత్రాలైనా లేదా బ్రహ్మాబాబా యొక్క చిత్రాలైనా నలువైపుల చిత్రాలే చిత్రాలు కనిపిస్తున్నాయి. మంచి విషయం కానీ చిత్రాన్ని చూసి చరిత్ర జ్ఞాపకం వస్తుందా? లేక రావటంలేదా? కేవలం చిత్రాన్నే చూస్తున్నారా? చిత్రాన్ని చూసి ప్రేరణ అయితే వస్తుంది కదా! అయితే బాప్‌దాదా మరేమీ చెప్పటంలేదు, కేవలంఒకే మాట చెప్తున్నారు - అనుసరించండి చాలు. ఆలోచించకండి, ఇది కాదు, అది చేద్దాం, ఇలా కాదు అలా చేద్దాం, అలా కాదు ఇలా చేద్దాం ఇలా ఎక్కువ ప్లాన్స్ తయారుచేయకండి. బాబా ఏదైతే చేసారో దానిని అనుసరించాలి. బ్రహ్మాబాబా యొక్క చిత్రం పెట్టుకుంటున్నారు.భలే పెట్టుకోండి, బాగా పెట్టుకోండి పెద్దపెద్దవి అయినా పెట్టుకోండి కానీ ఆ ఫోటోని అనుసరించటం చేయండి. చిత్రంతో ప్రేమ పెట్టుకోవటం కాదు, బాబా యొక్క చరిత్రతో ప్రేమ ఉండాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(16-12-2000) బ్రహ్మాబాబాను అనుసరించండి.అశరీరీగా, బిందువుగా స్వతహాగానే అయిపోతారు. విదేశీయులకు బ్రహ్మాబాబాపై ఎక్కువ ప్రేమ ఉంది. వారు కళ్ళ ద్వారా బ్రహ్మాబాబాను చూడలేదు కానీ అనుభవం అనే నేత్రం ద్వారా ఎక్కువమంది విదేశీయులు బ్రహ్మాబాబాని చూసారు మరియు ప్రేమ కూడా ఎక్కువగా ఉంది. భారతదేశంలో కూడా ఇటువంటి గోపగోపికలు ఉన్నారు అయినా కానీ భారతవాసీయులు కొద్దిగా గుప్తంగా ఉంచుతారు కానీ వారయితే బ్రహ్మాబాబాతో తమ కథలన్నీ చెప్తారు.

శివపరమాత్మ మహావాక్యం :-(25-11-2000) బ్రహ్మాబాబా యొక్క ప్రేమకు బదులివ్వటం అంటే బ్రహ్మాబాబా సమానంగా కర్మయోగి భరిస్తాభవ!

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2000) బ్రహ్మాబాబా కర్మలో గుణదానమూర్తిగా ఉండేవారు. గుణదానం అంటే ప్రతి ఆత్మకు మీ జీవితం యొక్క గుణాల ద్వారా సహయోగం ఇవ్వాలి ఈ విషయంలో బ్రహ్మాబాబాను అనుసరించండి. బ్రహ్మాబాబా శివబాబాను చూసారు కనుక ఒకవేళ మీరు చూడాలనుకుంటే బ్రహ్మాబాబాను చూడండి. బ్రహ్మాబాబా నెంబర్‌వన్ అర్జునుడిగా అయ్యారు మీరు కూడా నెంబర్‌వన్ అర్జునిగా అవ్వాలంటే బ్రహ్మాబాబానే చూడండి. ఇతరులను చూస్తే నెంబర్‌వారీ అయిపోతారు.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2001) బ్రహ్మాబాబాకి ఒక శుభ ఆశ ఉంది అది ఏమిటంటే - 1.సదా ప్రతి పిల్లవాని ముఖంలో ఆత్మీయత యొక్క చిరునవ్వు కనిపించాలి. 2.నోటి ద్వారా వచ్చే మాటలు మధురంగా ఉండాలి 3.మనస్సు,బుద్ధిలో సదా శుభభావన, దయాహృదయభావన, దాత యొక్క స్థితి కనిపించాలి అని.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2002) కొంతమంది పిల్లలు బ్రహ్మాబాబాతో ఆత్మికసంభాషణ చేస్తూ మధురాతి,మధురమైన నిందలు వేస్తున్నారు. మీరు ఇంత తొందరగా ఎందుకు వెళ్ళిపోయారు మరియు రెండవ నింద - మాతో శెలవు తీసుకోకుండా అంటే చెప్పకుండా ఎందుకు వెళ్ళిపోయారు? అని. అప్పుడు బ్రహ్మాబాబా శివబాబాని నన్ను అకస్మాత్తుగా ఎందుకు పిలిచావు? అని అడిగారు. అప్పుడు శివబాబా నవ్వుతూ నువ్వు పిల్లలకి చెప్పి రమ్మంటే నువ్వు పిల్లలను వదిలి వస్తావా? పిల్లలు నిన్ను వదిలిపెడతారా? అని అడిగారు.అర్జునుడి యొక్క స్మృతిచిహ్నం ఇదే - అంతిమ సమయంలో నష్టోమోహా స్మృతిస్వరూప. అప్పుడు బ్రహ్మాబాబా నవ్వుకుంటూ నాకు కూడా తెలియలేదు, పిల్లలకు కూడా తెలియలేదు ఇది చాలా అద్భుతం అన్నారు.

శివపరమాత్మ మహావాక్యం :-(24-2-2002) ఆది సమయంలో బ్రహ్మాబాబా దగ్గర కూడా మాటిమాటికి పొరపాట్లు చేసే ఆత్మలు కూడా ఉండేవారు కానీ విశేషంగా సాకారరూపంలో పిల్లలందరికీ బ్రహ్మాబాబా ప్రియస్మృతులు ఇచ్చేవారు, పిల్లలందరినీ మధురమైన పిల్లలు అని అనేవారు,ఇద్దరు,నలుగురిని కఠినమైనవారు అని మిగిలిన వారిని మధురమైన వారు అని అనలేదు. అలాంటి ఆత్మల పట్ల కూడా సదా దయాహృదయులుగా ఉండేవారు.వీరు మారరు అని అనేవారు కాదు.ఈ విషయంలో బ్రహ్మాబాబాని అనుసరించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(28-3-2002) బ్రహ్మాబాబా అవ్యక్తం అయ్యి 33 సంవత్సరాలు అయ్యింది. ద్వారం తెరవడానికి పిల్లలు ఎప్పుడు వస్తారు? అని బాబా అడుగుతున్నారు. బాబాతో పాటు ఇంటి యొక్క ద్వారం తెరుస్తారా? లేక వెనుక వస్తారా? కనుక సేవలో మార్పుని తీసుకురండి. విధి ప్రకారం సేవ చేస్తే చాలా తొందరగా క్వాలిటీ ఆత్మలు తయారవుతారు అని బాప్‌దాదా గ్యారంటీ ఇస్తున్నారు.

శివపరమాత్మ మహావాక్యం :-(25-10-2002) బ్రహ్మాబాబా అందరికీ సుఖాన్నే ఇచ్చేవారు. ఎవ్వరికీ దు:ఖాన్ని ఇవ్వలేదు.మీరు కూడా మాస్టర్ బ్రహ్మ అనగా బ్రాహ్మణాత్మలైన మీరు సుఖాన్నే ఇవ్వాలి కానీ దు:ఖాన్ని ఇవ్వకూడదు. ఈ విషయంలో ఫాలోఫాదర్ అవ్వాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(30-11-2002) బ్రహ్మాబాబా యొక్క సంకల్పం ఎలా ఉండేది? బాబా మాట ఎలా ఉండేది? బాబా కర్మ ఎలా ఉండేది? అలా మనం చేయటమే తండ్రిని అనుసరించటం. బ్రహ్మాబాబా నిమిత్తభావంతో, నిర్మాణభావంతో ఉండేవారు. నిమిత్తభావంతో పాటు సంకల్పంలో, మాటలో, సంబంధంలో, కర్మలో నిర్మాణంగా ఉండాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(30-11-2002) బ్రహ్మాబాబా యొక్క చివరి మూడు మాటలు - నిరాకారి, నిర్వికారి మరియు నిరహంకారి. ఎవరైతే నిరాకారిగా, నిరహంకారిగా ఉంటారో వారు నిర్వికారిగా స్వతహాగానే అవుతారు.కనుక ఈ విషయంలో బాబాని అనుసరించండి.బాబా అడుగుపై అడుగు వేయండి. ఇక వేరే అడుగు వేయకండి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2002) బ్రహ్మాబాబా అంతిమం వరకు తన సమయాన్ని సఫలం చేసుకున్నారు. కర్మాతీతంగా అయిపోయినా కానీ ఎన్నో ఉత్తరాలు వ్రాసేవారు. చివరి రోజు కూడా మహావాక్యాలు పలికారు. చివరి రోజు వరకు అన్నీ సఫలం చేసుకున్నారు అందువలనే సఫలత పొందారు. సంగమయుగం యొక్క ఒక్కొక్క సెకను, ఒక్కొక్క సంకల్పం సఫలం చేసుకోవటమే సఫలతామూర్తి అవ్వటం కనుక ఈ విషయంలో బాబాని అనుసరించండి.మాకు బ్రహ్మాబాబాపై చాలా ప్రేమ ఉంది అని చెప్తున్నారు కదా, ప్రేమకు గుర్తు - బాబాకి ఏది ఇష్టమో పిల్లలకు కూడా అదే ఇష్టం అనిపించాలి. సమయం, సంకల్పం మరియు సర్వఖజానాలను సఫలం చేసుకోవాలి. వ్యర్థం చేసుకోకూడదు. ప్రేమకు గుర్తు - బాబాని అనుసరించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2002) బ్రహ్మాబాబా యొక్క విశేషత - ఏది ఆలోచించేవారో అది సెకనులో చేసేవారు. కేవలం ఆలోచించటం, ప్లాన్ తయారుచేయటం కాదు ప్రత్యక్షంలో చేసి చూపించారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2003) బ్రహ్మాబాబా ఆదిలో ఏ అభ్యాసం చేసేవారు? నేను ఆత్మ అనే పాఠాన్ని పక్కా చేసుకునేవారు. మొత్తం డైరీలో నేను ఆత్మను, యశోద ఆత్మ, ఫలానా వారు ఆత్మ, ఫలానా వారు ఆత్మ.....ఈ ఒక్క మాట యొక్క అభ్యాసమే ఉండేది.బ్రహ్మాబాబా యొక్క రెండవ అభ్యాసం ఏమిటంటే - ఈ కర్మేంద్రియాలు అంటే కర్మచారులు. ఈ కర్మచారుల యొక్క కచేరి రోజూ రాత్రి పెట్టుకునేవారు అంటే యజమాని అయ్యి ఈ కర్మేంద్రియాలనే కర్మచారుల పరిస్థితిని అడిగేవారు. ఈ పునాది అభ్యాసాన్ని బ్రహ్మాబాబా పక్కాగా చేసుకున్న కారణంగానే బాబా కర్తవ్యం చేస్తూ కూడా శరీరంలో ఉంటూ కూడా, నడుస్తూ, తిరుగుతూ అశరీరీ స్థితిలో ఉన్నట్లు అనుభవం అయ్యేది. కర్మలఖాతా పూర్తి చేసుకోవాల్సి వచ్చినా కానీ సాక్షి అయ్యి స్వయం కర్మలఖాతాకు వశం అవ్వలేదు మరియు ఇతరులకు కూడా కలగనివ్వలేదు. బ్రహ్మాబాబా అవ్యక్తం అవుతున్నారు అని మీకు తెలిసిందా? ఇంత అతీతమైన, సాక్షి, అశరీరీస్థితి అనగా కర్మాతీతస్థితి చాలా కాలం నుండి అభ్యాసం చేసారు కనుకనే అంతిమంలో కూడా అదే స్వరూపం అనుభవం అయ్యింది. కనుక ఈ విషయంలో బ్రహ్మాబాబాను అనుసరించి చాలా కాలం యొక్క అభ్యాసం చేయటం ద్వారానే అంతిమంలో విజయం పొందగలము.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2003) బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం అంటే ఫరిస్తాస్థితిలో ఉండాలి. ఫరిస్తారూపాన్ని సాకార బ్రహ్మాబాబాలో చూసారు కదా! అనేక విషయాలు వింటూ, మాట్లాడుతూ, కార్యవ్యవహారాలు చేస్తూ శరీరంలో ఉంటూ అతీతంగా ఉండే అనుభవం చేయించారు. ఇలా బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా అంటే దేహంలో ఉంటూ దేహానికి అతీతంగా ఉండటం. బ్రహ్మాబాబాకి ఉన్నంత బాధ్యత అనగా క్రొత్తజ్ఞానం యొక్క, క్రొత్త జీవితం యొక్క, క్రొత్త ప్రపంచం తయారుచేసేటంత బాధ్యత ఇప్పుడు ఎవరికీ లేదు అందువలన ఇప్పుడు అందరి లక్ష్యం - బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా అవ్వటం మరియు శివబాబా సమానంగా నిరాకారి స్థితిలో స్థితులవ్వటం.

శివపరమాత్మ మహావాక్యం :-(15-11-2003) బ్రహ్మాబాబాలో సంపన్నత సమయంలో ఏమి కనిపించేది? నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తాగా కనిపించేవారు, దేహాభిమానానికి అతీతంగా కనిపించేవారు. బ్రహ్మాబాబా మాట్లాడుతూ, మాట్లాడుతూ బాబా ఇక్కడ లేరు అనే అనుభవం అయ్యేది అలాగే బాబా చూస్తున్నారు కానీ స్థూలదృష్టి కాదు, అలౌకికదృష్టి అని అనుభవం అయ్యేది. బాబా దేహాభిమానానికి అతీతంగా ఉండేవారు కనుక ఇతరులకు కూడా దేహం యొక్క అభిమానం రాలేదు. అతీతంగా కనిపించేవారు దీనినే దేహంలో ఉంటూ ఫరిస్తాగా అవ్వటం అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(15-11-2003) బ్రహ్మ ఆత్మ ప్రత్యక్షరూపంలో ఫరిస్తా జీవితం యొక్క అనుభవం చేయించింది మరియు ఫరిస్తాగా అయ్యింది అలా మీరు కూడా ఫరిస్తా అయ్యి పరంధామం వెళ్ళాలి. దీని కొరకు మనస్సు యొక్క ఏకాగ్రతపై ధ్యాస పెట్టండి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2003) బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలంటే బ్రహ్మాబాబా యొక్క విశేష చరిత్ర ఏమిటి? ఆది నుండి అంతిమం వరకు ప్రతి విషయంలో బాబా చేయిస్తున్నారు, నేను చేస్తున్నాను అనేవారు. మీరందరు కూడా శివబాబాతో కలుసుకోవడానికి వచ్చారు అనేవారు. నేను అనే దాని యొక్క అభావంగా, అవిద్యాగా అయ్యారు. ప్రతి మురళీలో బాబా, బాబా అంటూ స్మృతి ఇప్పించేవారు. కనుక బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం అంటే నేను అనే దాని యొక్క అభావంగా అవ్వాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2004) బ్రహ్మాబాబా ప్రతి రోజూ రాత్రి తన పరిశీలన యొక్క దర్బార్ పెట్టుకునేవారు. ఎవరి దర్బార్ పెట్టేవారు? పిల్లల యొక్క దర్బార్ కాదు. తన కర్మేంద్రియాల యొక్క దర్బార్ పెట్టుకునేవారు. ఆర్డర్‌తో నడిపించేవారు - ఓ మనస్సు ముఖ్యమంత్రి! నీ నడవడిక మంచిగా లేదు, ఆర్డర్‌లో నడు, ఏ సంస్కారమా! ఆర్డర్‌లో నడు, పైకి, క్రిందికి ఎందుకు అవుతున్నావు, కారణం చెప్పు, నివారణ చేయి ఇలా బాబా అఫీషియల్‌గా ప్రతి రోజూ దర్బార్ పెట్టుకునేవారు. ఇలా మీ స్వరాజ్యం యొక్క దర్బార్ పెట్టుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :-(2-2-2004) అందరి కంటే ఎక్కువ వ్యతిరేకత బ్రహ్మాబాబాకే వచ్చింది మరియు స్థితిలో కూడా ఎవరు నెంబర్‌వన్ అయ్యారు? బ్రహ్మయే కదా! ఏ ఆత్మ ఎలా ఉన్నా బ్రహ్మాబాబా ప్రతి ఆత్మకు ఆశీర్వాదాలే ఇచ్చేవారు. ఏది ఏమైనా నేను బ్రహ్మాబాబా సమానంగా ఆశీర్వాదాలు ఇవ్వాలి అని భావించండి. బ్రహ్మాబాబా ముందు వ్యర్థ పనులు చేసేవారు, వ్యర్థం మాట్లాడేవారు లేరా ఏమిటి? ఉన్నా కానీ వారికి కూడా బ్రహ్మాబాబా ఆశీర్వాదాలు ఇచ్చారు మరియు ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఇముడ్చుకున్నారు, పిల్లలు కదా మారతారు అనుకునేవారు. అలాగే మీరు కూడా ఇదే వృత్తి,దృష్టి పెట్టుకోండి. కల్పపూర్వం మన పరివారమే, బ్రాహ్మణ పరివారమే, నేను మారి వీరిని మార్చాలి అని అనుకోవాలి. వీరు మారితే నేను మారతాను అని అనుకోవటం కాదు.నేను మారి వారిని మార్చటం నా బాధ్యత అనుకోవాలి అప్పుడే ఆశీర్వాదాలు వస్తాయి.

శివపరమాత్మ మహావాక్యం :-(17-2-2004) బ్రహ్మాబాబా సంతకం, ఇట్లు విశ్వసేవాధారి అని చేసేవారు.

శివపరమాత్మ మహావాక్యం :-(2-11-2004) బ్రహ్మాబాబా ఎదురుగా ఏ పిల్లవాడు ఎలా వచ్చినా, బలహీనంగా అయ్యి వచ్చినా, సంస్కారాలకు వశం అయ్యి వచ్చినా, పాపాల బరువుతో వచ్చినా, కఠిన సంస్కారాలతో వచ్చినా ప్రతి ఒక్క పిల్లవాడిని నా యొక్క ప్రియమైన, గారాభమైన బిడ్డ ! ఈశ్వరీయ పరివారంలోని బిడ్డ అనే దృష్టితో చూసేవారు ఇలా అందరికీ సన్మానం ఇచ్చిన కారణంగానే సన్మానధారి అయ్యారు ఈ విషయంలో తండ్రిని అనుసరించండి.

శివపరమాత్మ మహావాక్యం :-(30-11-2004) బ్రహ్మాబాబా ఆదిదేవ్, డ్రామాలో ఫస్ట్ ఆత్మ అయినప్పటికీ పిల్లలకు గౌరవాన్ని ఇచ్చేవారు మరియు తన ఎక్కువ గౌరవాన్ని పిల్లలకు ఆత్మల ద్వారా ఇప్పించేవారు. అందువలనే ప్రతి ఒక్కరి మనస్సులో బ్రహ్మాబాబా గౌరవనీయంగా అయ్యారు.గౌరవం ఇవ్వటం అంటే ఇతరుల మనస్సులో మనస్పూర్వక స్నేహం అనే బీజం నాటడం. ఇలా ఎవరైతే ఇతరాత్మలకు స్నేహంతో గౌరవాన్ని ఇస్తారో అప్పుడే విశ్వం ముందు విశ్వకళ్యాణకారిగా అనుభవం అవుతారు.

శివపరమాత్మ మహావాక్యం :-(30-11-2004) ఆదిలో బ్రహ్మాబాబాలో శ్రీకృష్ణుని రూపం కనిపించేది మరియు అంతిమంలో నడవడికలో, ముఖంలో అవ్యక్తరూపం కనిపించేది. అలాగే ఇప్పుడు పిల్లలైన మీలో కూడా బ్రహ్మాబాబా సమానంగా అవ్యక్తరూపం కనిపించాలి. నడవడిక మరియు ముఖం ద్వారా తక్కువలో తక్కువ 108 మాలలో పూసవలె కనిపించాలి.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2005) బ్రహ్మాబాబా కర్మ చేస్తూ కూడా కర్మబంధనకి అతీతంగా ఉండేవారు. జీవితంలో ఉంటూ కమలపుష్ప సమానంగా అతీతంగా మరియు అతిప్రియంగా ఉండేవారు. ఎంతో పెద్ద పరివారం యొక్క బాధ్యత, వారి జీవితం యొక్క బాధ్యత, యోగిగా తయారుచేసే బాధ్యత, ఫరిస్తా నుండి దేవతగా తయారుచేసే బాధ్యత ఉన్నప్పటికీ నిశ్చింతాచక్రవర్తిగా ఉండేవారు. ఈ స్థితినే జీవన్ముక్తిస్థితి అని అంటారు. అందువలనే భక్తిలో బ్రహ్మాకి కమలపుష్ప ఆసనం చూపిస్తారు. కమలాసనాధిరిగా చూపిస్తారు.

శివపరమాత్మ మహావాక్యం :-(15-12-2005) ఎలా అయితే బ్రహ్మాబాబా ప్రతి ఆత్మకు స్నేహిగా, సహయోగిగా అయ్యారో అదేవిధంగా మీరు కూడా సర్వులకు స్నేహిగా, సహయోగిగా అవ్వండి. దీనినే సమానంగా అవ్వటం అని అంటారు.

శివపరమాత్మ మహావాక్యం :-(18-1-2006) బ్రహ్మాబాబా ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు అనే స్మృతిలో పురుషార్థం తీవ్రగతితో చేసేవారు అందువలనే నెంబర్‌వన్ అయ్యి గమ్యానికి చేరుకున్నారు.

శివపరమాత్మ మహావాక్యం :-(14-3-2006) బ్రహ్మాబాబా,మమ్మా మొదటి నెంబర్ తీసుకున్నారు వారి యొక్క విశేషత ఏమిటంటే - వ్యతిరేకమైన నేను అనే భావం లేకుండా అవిద్యాగా ఉన్నారు. నేను సలహా ఇస్తున్నాను, నేను సత్యం.....ఇలా బ్రహ్మాబాబా ఎప్పుడూ అనలేదు. బాబా,బాబా.....బాబా చేయిస్తున్నారు, నేను చేయటంలేదు అనేవారు. నేను తెలివైనవాడిని కాదు,పిల్లలు తెలివైనవారు అనేవారు. జగదాంబ యొక్క విశేష స్లోగన్ - యజమాని ఆజ్ఞ నన్ను నడిపిస్తుంది, నేను నడవటంలేదు, నడిపించే బాబా నడిపిస్తున్నారు, చేయించే బాబా చేయిస్తున్నారు అని అనేవారు అదేవిధంగా మీకు కూడా ప్రతి విషయంలో బాబా,బాబా అని రావాలి. ఈ విషయంలో బ్రహ్మాబాబాని,మమ్మాని అనుసరించండి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-10-2006) బ్రహ్మాబాబా సదా రాజయుక్తగా, యోగయుక్తగా, సదా ప్రతి శక్తి యొక్క అనుభవంలో ఉండేవారు. అప్పుడప్పుడు కాదు, సదా ఉండేవారు.

శివపరమాత్మ మహావాక్యం :-(16-11-2006) బ్రహ్మాబాబా అంటే మాకు చాలా ప్రేమ అని అందరు అంటారు కదా! ప్రేమకు గుర్తు ఏమిటి? వెంట ఉండటం, వెంట నడవటం, వెంట రావటం ఇదే ప్రేమకు ఋజువు.

శివపరమాత్మ మహావాక్యం :-(31-3-2007) బ్రహ్మాబాబా ఎప్పుడు పిల్లలు చేస్తే నేను చేస్తాను అని అనలేదు, నేను చేసి పిల్లలచే చేయించాలి అనుకునేవారు.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2007) మీ అందరికీ బ్రహ్మాబాబాపై ప్రేమ ఉంది కదా! అయితే బ్రహ్మాబాబాకి అన్నింటికంటే ఎక్కువగా దేనిపై ప్రేమ ఉంది? మురళీతో ప్రేమ ఉండేది. చివరిరోజు కూడా మురళీ పాఠాన్ని మిస్ చేయలేదు. కనుక బాబా సమానంగా అయ్యేటందుకు బ్రహ్మాబాబాకి దేనిపై ప్రేమ ఉందో దానిపై నాకు ప్రేమ ఉందా? అని పరిశీలన చేసుకోండి. ఇదే బ్రహ్మాబాబాపై ప్రేమకు ఋజువు.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2007) బ్రహ్మాబాబా యొక్క విశేషత - సదా సంసిద్ధంగా ఉండేవారు. సోమరితనం ఉండేది కాదు. చివరిరోజు కూడా సంసిద్ధ రూపంలో తన యొక్క సేవాపాత్రను అభినయించారు. శరీరం బలహీనంగా ఉన్నా కానీ సంసిద్ధంగా ఉన్నారు. ఏ ఆధారం తీసుకుని కూర్చోలేదు మరియు మూడు విషయాల యొక్క మంత్రం చెప్పి వెళ్ళిపోయారు అందువలన ఎవరు ఎంత సంసిద్ధంగా ఉంటారో,బాబాను అనుసరిస్తారో అంతగా సోమరితనం సమాప్తి అయిపోతుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2007) బ్రహ్మాబాబా ప్రతి విషయంలో స్వయం నిమిత్తమై నిమిత్తంగా తయారుచేసారు. అర్జునుడిగా అయ్యి పాత్ర అభినయించారు.నేను నిమిత్తం అవ్వాలి, నేను చేయాలి అనుకోవాలి. ఇతరులు చేయాలి అనుకోకూడదు. నన్ను చూసి ఇతరులు చేస్తారు అని అనుకోవాలి కానీ ఇతరులను చూసి నేను చేస్తాను అని అనుకోకూడదు. నన్ను చూసి ఇతరులు చేస్తారు - ఇదే బ్రహ్మాబాబా యొక్క మొదటి పాఠం.

శివపరమాత్మ మహావాక్యం :-(5-3-2008) బ్రహ్మాబాబా ఎవరైనా అనన్యమైన పిల్లలు కొద్దిగా అలజడిగా ఉన్నా లేదా శారీరక కర్మలఖాతాతో ఉన్నా ఉదయమే లేచి ఆ పిల్లలకు శక్తినిచ్చేవారు మరియు వారు అనుభవం చేసుకునేవారు అలాగే అంతిమంలో ఈ శాంతిసేవ యొక్క సహయోగం చేయాల్సి ఉంటుంది. పరిస్థితులనుసారంగా ఇది చాలా ధ్యాసలో ఉంచుకోండి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2008) బ్రహ్మాబాబా స్వయం స్వమానమనే సీట్ మరియు ధృడనిశ్చయం అనే శస్త్రాల ద్వారా వ్యతిరేకతను సమాప్తి చేసుకున్నారు కనుక మీరు కూడా బాబా సమానంగా వ్యతిరేకత వచ్చినా స్వమానమనే సీట్‌పై కూర్చుంటే వ్యతిరేకత స్వస్థితిలోకి మారిపోతుంది.

శివపరమాత్మ మహావాక్యం :-(5-2-2009) అంతిమంలో బ్రహ్మాబాబాలో ఏమి అనుభవం చేసుకున్నారు? ఎవరైనా కలుసుకున్నా, మాట్లాడుతున్నా, దృష్టి తీసుకున్నా ఏమి కనిపించేది? బ్రహ్మాబాబా మాట్లాడుతూ, మాట్లాడుతూ అశరీరీ స్థితిలో స్థితులయ్యేవారు. ఇతరులు సేవా సమాచారం వినిపిస్తున్నా అది వింటూ కూడా సెకనులో అశరీరీస్థితిని అనుభవం చేసుకుంటూ ఉండేవారు మరియు ప్రతి మురళీలో మాటిమాటికి నేను అశరీరీ ఆత్మను అనే ఆత్మ పాఠాన్ని చాలా సార్లు స్మృతి ఇప్పించేవారు. అలాగే ఇప్పుడు సమయానుసారంగా చిన్న,చిన్న విస్తారం యొక్క విషయాల నుండి, స్వభావ, సంస్కారాల విషయాలకు అతీతంగా అయ్యి అశరీరీస్థితిని అనుభవం చేసుకోవాలి ఎందుకంటే ఈ విషయాలే అశరీరీస్థితి నుండి దూరం చేస్తున్నాయి.

శివపరమాత్మ మహావాక్యం :-(31-12-2009) బ్రహ్మాబాకి చాలా పెద్ద బాధ్యత ఉండేది.అంత పెద్ద పరివారపు బాధ్యత ఉన్నప్పటికీ స్వతహాగా ఆత్మాభిమాని స్థితిలో ఉండేవారు. బ్రహ్మాబాబా శివబాబా సహాయంతో ప్రాక్టికల్‌లో చేసి చూపించారు. అలాగే ఇప్పుడు పిల్లలైన మీపై కూడా చాలా బాధ్యత ఉంది కానీ బ్రహ్మాబాబా ముందు ఆ బాధ్యత ఎంతటిది! ఏ బాధ్యత అయినా కానీ ఉదాహరణకు జోన్ బాధ్యతలు కావచ్చు లేక అఫీషియల్ యజ్ఞవ్యవహారాల బాధ్యత కావచ్చు కానీ ఆ బాధ్యత కూడా బ్రహ్మాబాబా బాధ్యత ముందు ఎంత! కనుక బాబా సమానంగా అవ్వాలంటే మనసా, వాచా,కర్మణా ఏ బాధ్యత అయినా నేను చేసేవాడిని, నిమిత్తుడను, చేయించేవారు యజమాని శివబాబా అనే స్మృతిలో ఉండాలి. చేయించే బాబా చేయిస్తున్నారు కనుక మనం చేసేవారిగా అయ్యి తండ్రి సమానంగా అతీతంగా మరియు ప్రియంగా ఉండాలి.



మనస్సులో శివబాబాను స్మృతి చేయండి

కర్మలో బ్రహ్మాబాబాను అనుసరించండి

ఇది శివబాబా మహావాక్యం కానీ

ఏయే విషయాలలో అనుసరించాలి?

బ్రహ్మాబాబాలో విశేషతలు ఏమిటి?

ఆయన విఘ్నాలు ఎలా జయించారు?

బ్రహ్మాబాబా నెంబర్‌వన్ అవ్వడానికి

ఆధారం ఏమిటి?

మొదలగు ప్రశ్నలన్నింటికీ సమాధానమే

**"శివబాబా అనుచరుడు"**

బాబా సమానంగా అవ్వాలి - ఇదే మీ లక్ష్యం

అయితే ఆ లక్ష్యానికి చేరుకునే మార్గాన్ని

భోదించేదే ఈ పుస్తకం.

ఈ పుస్తకం చదవటం ద్వారా మార్గం

మీకు తెలుస్తుంది కానీ ఆ మార్గంలో

పయనించి లక్ష్యాన్ని సాధిస్తే బాప్‌దాదాకి

తన పిల్లల పట్ల ఉన్న ఆశ నెరవేరుతుంది కనుక

రండి! సంపూర్ణంగా అయ్యే బాటలో పయనిద్దాం ...